# కర్నూలు | నంద్యాల వార్త

10 ఫిబ్రవరి 2023 శుక్రవారం పేజీలు 4


## జిల్లా ఎస్పీ కార్యాలయంలో నూతన భవన నిర్మాణానికి కలెక్టరు, ఎస్పీ పూజ..

**నంద్యాల, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా కేంద్రమైనందున బొమ్మల సత్రంలో గల జిల్లా పోలీస్ కార్యాలయం నందు నూతన భవన నిర్మాణానికి జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్, జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి, జాయింట్ కలెక్టరు నిశాంతి అధ్వర్యంలో భూమిపూజ నిర్వహించారు. గురువారం పోలీస్ కారా ్యలయంలో రూ.65 లక్షలతో ఎఆర్ భవన నిర్మాణ సముదాయం, పోలీస్ శాఖలోని వివిధ విభాగాలకు సంబంధించి భవననిర్మాణాలకు భూమి పూజ నిర్వహించారు. గత ఏడాది ఏప్రిల్ నెలలో జిల్లా కేంద్రం నంద్యాలగా ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన రెడ్డి బహిరంగ సభలో ప్రకటించారు. ప్రకటనకు అనుకూలంగా జిల్లా కేంద్రం ఏర్పడినప్పటికి కార్యాలయాల భవన సదుపాయాలు కొరతగా ఉన్నాయి. అయితే జిల్లా ఎస్పీ కార్యాలయంలో వివిధ విభాగాలకు సంబంధించి అవసరమైన ఉద్యోగులకు భవన నిర్మాణాల ప్రభుత్వం అంకురార్పణ చేసింది. ఇందులో భాగంగా నంద్యాల జిల్లా ఎస్పీ కార్యాలయానికి భవన నిర్మాణానికి రూ.65 లక్షలు మంజూరు చేసింది. వీలైనంత త్వరగా భవన నిర్మాణాలు చేపట్టి పూర్తిచేయాలని సంబంధిత భవన నిర్మాణ అధికారులను అదేశించారు. జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఆర్ రమణ, నంద్యాల టౌన్ డిఎస్పీ మహేశ్వర్‌రెడ్డి, ఎఆర్ డిఎస్పీ సుంకురయ్య, సబ్‌డివిజన్‌లోని సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.



## ప్లాస్టిక్ నిషేధం .. కాగితాలకే పరిమితం ..!

- జిల్లాలో నెలకు లక్ష కిలోల ప్లాస్టిక్ వ్యర్థాలు
- ప్రజల్లో కొరవడిన అవగాహన.. ముంచుకొస్తున్న ముప్పు

**ప్లాస్టిక్ పెను భూతం .. సమాజాన్ని ముంచేస్తానంటూ హెచ్చరిస్తోంది..! అప్రమత్తంగా వుండకపోతే మహకాలినై కబళిస్తానంటోంది. కానీ ముప్పు ముంచుకొస్తున్నా మన పాలకులల్లో మాత్రం ఎటువంటి చలనం కలగడంలేదు. ప్రస్తుత అధునిక మనిషి జీవన విధానంలో ఎంత కాదనుకున్నా ప్లాస్టిక్‌తో ముడిపడింది. బిడ్డపుట్టే సమయంలో వైద్యులు చేతికి తొడుక్కోనే గ్లవుజులతో మొదలుకొని ప్రతి అంశంలోను ప్లాస్టిక్ మనిషి జీవితంలో భాగమైంది. అయితే ఇందులో కొన్ని వస్తువులు పాతబడిన తరువాత రీ-సైక్లింగ్‌కు వెళ్ళి ఎటువంటి హాని కలిగించడంలేదు. పల్చటి క్వారా బ్యాగుల్లాంటి కవర్లు, గ్లాసులు తదితర అనేక వస్తువులు పర్యావరణ పరిరక్షణనే ప్రశ్నించే పరిస్థితికి చేరుకోవడంతో పలువురు మేధావులు సైతం అందోళన వ్యక్తం చేస్తున్నారు.**

• వివరాలు 2లో



**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి9, ప్రభాతవార్త :** ప్లాస్టిక్ నిషేధం .. ప్రభుత్వ నిర్లక్ష్యం, అధికారుల చిత్తశుద్ధి లోపం కారణంగా కాగితాలకే పరిమిత మవుతోంది. సాక్షాత్తూ కేంద్ర ప్రభుత్వం అదేశించినా మన ప్రభుత్వ అధికారుల్లో ఇసుమంతయినా మార్పు రావడంలేదు. దీంతో రోజురోజుకు పెరుగుతున్న ప్లాస్టిక్ కాలుష్యం పర్యావరణ పరిరక్షణకు పెను ముప్పుగా మారుతోంది. ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు, సంచులు ఇలా అనేక రకాల వస్తువుల రూపంలో రోజువారి దినచర్యల్లో భాగంగా మారిపోయింది. పల్చటి ప్లాస్టిక్ కవర్లు, క్వారీ బ్యాగులు వాడుకలోకి వచ్చిన తరువాత టన్నుల కొద్ది సంచులు వ్యర్థ్యాలుగా మారి పర్యావరణానికి తీవ్ర హాని కలిగిస్తున్నాయి. జిల్లాలో నెలకు లక్ష కిలోలకు పైగా ప్లాస్టిక్ వాడి పడేసిన వ్యర్థాలు వస్తున్నాయన్న నిజాన్ని వింటేనే ఒళ్లు గగుర్పొడుస్తుంది. కానీ ఇది అక్షర సత్యం. ప్లాస్టిక్ కవర్లు భూమిలో కుల్లక పోవడంతో భూమాతకు సైతం తీవ్ర హాని కలుగజేస్తున్నాయి. ఇంకో వైపు టిఆకు మొదలుకొని తినే అహారం వరకు ప్యాకింగ్‌ల కోసం ఈ కవర్లే వాడుతుండ డంతో అందులోని డయాక్సిస్ మనిషి శరీరంలోకి ప్రవేశించి క్యాన్సర్ వ్యాధులకు కారణమవుతోంది. కొన్ని రకాల ప్లాస్టిక్ వ్యర్థాలను కాల్చటం మూలాన పర్యావరణానికి తీ వ్ర హాని కలుగుతోందని పర్యావరణ పరిరక్షకులు వాపోతున్నారు. ఇవి కాల్చడం మూలాన భూమికి సూర్యునికి మధ్యవుండే ఓజోన్ పొరకు పెను ప్రమాదం సంభవిస్తుందని పెర్కొంటున్నారు. అన్నింటికి మించి అహారం పొట్లాలకు ఉపయోగించిన పలుచటి క్వారీ బ్యాగుల్లో మిగిలిన అహారాన్ని తినడానికి పశువులు ప్రయత్నించినప్పుడు అవి మృత్యువాత పడుతున్నాయి. ఇంతటి హానిగా మారిన ఈప్లాస్టిక్ వాడకాన్ని వీలైనంతగా తగ్గించాలని కేంద్ర ప్రభుత్వం నిషేధం విధించింది.

## ఎన్నికల ప్రవర్తనా నియమావళి..
# పకడ్బందిగా అమలు చేయాలి

- జిల్లాలో పట్టభద్రుల ఓట్లు 67,441 - ఉపాధ్యాయ ఎమ్మెల్సీ 5,816 ఓట్లు
- విడియోకాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారితో జిల్లా కలెక్టరు

**నంద్యాల విద్య, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త:** జిల్లాలో ఎమ్మెల్సీ పట్టభద్రులు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్‌ను దేశ ఎన్నికల సంఘం గురువారం విడుదల చేసిందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్‌కుమార్ మీనా పేర్కొన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ ్బందిగా నిర్వహించాలని విజయవాడ ఎన్నికల ప్రధాన కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో విడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టరు డా.మన జీర్ జిలాని సామూన్ మాట్లాడుతూ జిల్లాలో పట్టభద్రుల నిరయోజకవర్గ ఎమ్మెల్సీ ఓటర్లు 67,441 మంది ఉన్నారని ఉపాధ్యాయులు ఎమ్మెల్సీ ఓటర్లు 5,816 మంది ఓటర్లుగా నమోదు చేసుకున్నారన్నారు. ఇందుకు సంబంధించి 86 పోలింగ్ స్టేషన్లను వినియోగిస్తున్నట్లు తెలిపారు. పట్టభద్రు లకు 349 కేంద్రాల్లో ఓటు వినియోగించుకోవచ్చున్నారు. ఉపాధ్యాయులకు 30 క్లైమ్స్ వచ్చాయని డూప్లికేట్ ఓటర్లు 176 ఉన్నాయని వీటన్నింటిని త్వరలో పరిశీలించి ఓటర్ల జాబితా సవరిస్తామన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ ఈనెల 16న జారీ అయినప్పటి నుంచి 23వ తేది వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందన్నారు. ఫిబ్రవరి 24న పరిశీలన, 27వ తేది నామినేషన్ల ఉపసంహారణ, మార్చి 13 పోలింగ్ ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఉంటుందన్నారు. మార్చి 16న ఓట్ల లెక్కింపు కార్యక్రమం కొనసాగుతుంది. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియను మార్చి 21 లోగ పూర్తిచేయాలన్నారు. ఎమ్మెల్సీ ఓటర్ల జాబితా పెండింగ్‌లో ఉన్న క్లైయిమ్‌లు, అభ్యంత రాలు తక్షణమే పరిష్కరించి తుది ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని జిల్లా కలెక్టరు మండల తహాశీల్దార్‌లను, నియోజకవర్గ అధికారులకు అదేశించారు. సమావేశంలో జేసి టి నిశాంతి, డిఆర్వో పుల్లయయ తదితరులు పాల్గొన్నారు.



## నంద్యాల మండలాన్ని రూరల్ అర్బన్‌గా విభజించడం..
# ఉద్దేశ్యపూర్వకమా..కక్షసాధింపా..!?

- పట్టణంలో కలిపితే ఆ గ్రామాల పన్నుల భారం మోపెడంతా..

**నంద్యాల మండలాన్ని అర్బన్‌గాను, రూరల్‌గాను విభజిస్తున్నట్లు మంత్రి మండలిలో అమోదం వెనుక రాజకీయ నాయకుల ఒత్తిడి ఉన్నట్లు దీంతో గ్రామాల్లో ఉద్యమాలు చేలరేగే అవకాశాలు అధికంగా ఉన్నాయని పట్టణ పరిశీలకులు భావిస్తున్నారు.**

**నంద్యాల, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త:** నందా ్యల పట్టణానికి దగ్గరగా ఉన్నటువంటి పెద్ద కొట్టాల, బిళ్లలా పురం గ్రామాలను వదలిపెట్టి ఊరుమాల్పురం, కొత్తపల్లె గ్రామాలను చేర్చడం వెనుక మతలబు ఏమిటని న్యాయవాది బాలస్వామి ప్రశ్నిస్తున్నారు. పట్టణంలో ఏనాటి నుంచో నూనెపల్లె, మూలసాగరం ఉన్నాయి. అయితే రూరల్ మండలాల్లో 14 గ్రామాలను అలాగే వదలి కొత్తగా మూడు రూరల్ గ్రామాలను అర్బన్ ప్రాంతాల్లో చేర్చడంలో ఓ కుట్ర కోణం దాగివుందని ఏవరికి అర్థంకానీ గందరగోళ పరిస్థితికి కారణమైందని పేర్కొన్నారు. ఈమూడు గ్రామాలను పట్టణంలో కలిపితే ప్రజలపై పన్నుల భారం ఇంటిపన్ను, కొళాయి పన్ను, నూతన కొళాయి విధించే పన్ను, ఖాళీ స్థలాలకు పన్ను, విద్యుత్‌చార్జీల పెంపు, పొలాలపై పన్ను, నూతన గృహాలు నిర్మించుకుంటే మున్సి పాలిటి వారు పెట్టె అనేక షరతులు, నిబందనలు గ్రామాలపై అత్యధిక పన్నుల భారం పడుతుందన్నారు. రాజకీయ నాయకులు ఉద్దేశ్య పూర్వకంగా ఈవ్యవహారాన్ని నడిపినట్లు తెలుస్తోందన్నారు. దీనిపై ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా రాజకీయ నాయకులు నిర్ణయాలు తీసుకోవడం తగద న్నారు. ప్రజా అందోళన చేయ డానికి ప్రజాసంఘాలు, వివిధ కార్మిక సంఘాల నాయకులు పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. సర్పంచుల, గ్రామాల్లో ప్రజా ప్రతినిధుల ప్రజాభిప్రాయం సేకరించాలిః నంద్యాల మండలాన్ని అర్బన్ గాను, రూరల్‌గాను విభజించడం చాల దుర్మార్గమైన చర్య అని సర్పంచుల అయా గ్రామాల ఎంపిటిసిలు ప్రజల అభిప్రాయాన్ని తీసుకోకుండా ఏకపక్షంగా ఎలా విభజిస్తారని ప్రముఖ న్యాయవాది కొత్తపల్లె నివాసి తాతిరెడ్డి తులసి రెడ్డి పేర్కొన్నారు. గురువారం విలేఖరులతో మాట్లాడుతూ ప్రజల మనోభావాలకు అనుగుణంగా నాయకులు నడుచుకోవాలని ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకో వడంతో ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తుందని అభిప్రాయ పడ్డారు. నంద్యాల పట్టణంలో అయ్యలూరు, కొత్తపల్లె, ఊడుమాల్పురం చేర్చడంతో అయా గ్రామాల ప్రజల తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆర్థికంగా చితికిపోతారని 2 కిలోమీటర్ల దూరంలో ఉన్న బిళ్లలాపురం, పెద్దకొట్టాల గ్రామాలను వదిలేసి వీటిని చేర్చడంలో ఉన్న అంతర్యమేమిటో ప్రజలకు తెలుసునని పేర్కొన్నారు.




## ప్రణాళిక బద్ధంగా మంచినీటి సమస్యకు పరిస్కారం : ఎమ్మెల్యే శిల్పా

**శ్రీశైలంప్రాజెక్టు, ఫిబ్రవరి09, ప్రభాతవార్త**

శ్రీశైలంప్రాజెక్టు సుండిపెంట కాలనీలో మంచినీటి సమస్యను ప్రణాళిక బద్ధంగా పరిస్కారం చూపడం జరిగిందని శ్రీశైలం నియేజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి వ్యాక్యనించారు. గురువారంనాడు సుండి పెంటలోని నూతనంగా నిర్మించిన 6 మంచీనీటి ట్యాంకులను ప్రారంబించారు. ఈ సందర్భంగా జెన్‌కో అతిది గృహంలో విలేకర్లతో మాట్లడారు. ఈ యొక్క సుండ పెంట గ్రామాన్ని ఏరాసు, బుడ్డా రెండు కుటుంబాలు కేవలం ఓటు బ్యాంకుగానే వాడుకోని అబివృద్ధికి దూరం చేసారన్నారు. తాను ఏమ్యేల్యే అయిన తరువాత సుండిపెంట సమస్యలపైన శ్రద్ధ వహించి 7 కొట్ల రూపాయాలతో సుండిపెంటలో 6 ట్యాంకులను నిర్మించి నీటిని ప్రజలకు అందించే విదంగా చేయడం జరిగిందని తెలిపారు. గతంలో పాలన చేసిన నాయకులు సుండి పెంటను గ్రామ పంచాయితీ చేస్తామని తాత్కలికమైన జిఓలను తీసుకోని వచ్చి ప్రజలను మొసం చేయడం జరిగిందని ఎద్దేవ చేసారు. ఈ మూడున్నర సంవత్సర కాలంలో అందరి సహకారంతో కలేక్టర్ ఆద్వర్యంలో మూడు మార్లు సమావేశాలు ఏర్పాటు చేసి అటవిశాఖ, దేవదాయశాఖ, రెవిన్యూశాఖ, పంచాయితీ రాజ్‌శాఖ, జలవనరులశాఖ అదికారులందరితో సమన్వయం చేసి నాలుగు సచివాలయాలను ఏర్పాటు చేసి ప్రజలకు ఉపయెగపడే విధంగా చేయడం జరిగిందని తెలిపారు. గత పాలకులు రాజాకీయాలే చేసారే కాని అబివృద్దికి నోచుకోని సుండిపెంటగానే చేసేరే తప్ప చేసిందేమి లేదన్నారు. తాను ఏమ్మేల్యేగా అయిన తరువాత ఒక సచివాలయాల వ్యవస్థను తీసుకోచ్చామని, పారిశుధ్యం, మంచినీరు, సిమెంటు రోడ్లు, వైద్యం, విధ్య తదితర అంశాలను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని పేర్కన్నారు. ఒక్క సుండి పెంటకు నీటికోసం 19కొట్ల 56 లక్షలు ఖర్చు పెట్టడం జరుగుతుందని ఇప్పటి వరకు 12 కోట్ల 10 లక్షలు ఖర్చుపెట్టడం జరిగిందని ఇంకా 7 కోట్ల 46 లక్షలు రూపాయాలను మంజూరు చేయించడం జరిగిందని వివరించారు. ఈయొక్క నిధులతో ఇంటింటికి నీటి కోళాయిని ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో ఇప్పటికే టెండర్లు పిలిచేందుకు సిద్ధం చేయడం జరుగుతుందని అన్నారు. మంచీనీటి సమస్య అనేదే లేకుండా పరిపూర్ణంగా ప్రతి ఇంటికి నీటిని అందించే కార్యక్రమం చేయడం జరుగుతుందని అన్నారు. తదుపరి గ్రామ సచివాలయం వద్ద అదికారులతో, సిబ్బందితో సమావేశం నిర్వహించడం జరిగింది. కాలనీ అబివృద్ధికి ఎంతగానో పనిచేయడం జరిగిందని ప్రభుత్వం నుండి అమలుపరిచే పథకాలన్ని సక్రమంగా అమలు పరచడం జరిగిందని అన్నారు. అబివృద్ధి అనే పధానికి పునాది వేసిన వారిని ప్రజలు గుర్తుంచుకోవాలని చెప్పారు. మంచీనీటి సమస్యపై శాశ్వతమైన పరిస్కారం చూపడం జరిగిందన్నారు. ఆర్డబ్ల్యూఎస్, స్థానిక అదికారులు, స్థానిక నాయకులు భరత్ రెడ్డి, వెంకటరెడ్డి, రజాక్, రఫి, ప్రవిణ్‌తేజ పాల్గోన్నారు.



## కక్షిదారులు సత్వర పరిష్కారం..

: ఫిబ్రవరి 11ననేషనల్ మెగా లోక్ ఆదాలత్ : జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్..

**కర్నూలు క్రైమ్, ఫిబ్రవరి,09, ప్రభాతవార్త:** కర్నూలు నగరంలోని తాలుకా పోలీస్ స్టేషన్లను జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఆకస్మికంగా తనిఖీ చేసి కక్షిదారుల సమస్యలను లోక్ ఆదాలత్‌లో పరిష్కరించు కోవాలని తెలిపారు. ఫిబ్రవరి 11వ తేదిన జాతీయ మెగా లోక్ ఆదాలత్‌లో భాగంగా పోలీసుస్టేషన్‌కు వచ్చిన కక్షిదారులు ఇరుపక్షాల వారికి జిల్లా ఎస్పీ కౌన్సిలింగ్ చేశారు. ఫిబ్రవరి 11వ జరగబోయే జాతీయ మెగా లోక్ అదాలత్ కార్యక్రమం గురించి జిల్లాలోని అన్ని పోలీసుస్టేషన్లలో సత్వర న్యాయ మేళా కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నారన్నారు. పెండింగ్ కేసులలోని కక్షిదారులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఇరు పక్షాల వారికి కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నారన్నారు. నోటీసులు అందిన కక్షిదారులు వారి కేసులను లోక్ ఆదాలత్‌లో రాజీద్వారా పరిష్కరించుకొనేందుకు ముందుకు రావాలన్నారు. కేసులు రాజీ ద్వారా పరిష్కరించుకుంటే సమయం తగ్గుతుందని డబ్బు ఆదా అవుతుందని కక్షిదారులు లోక్ ఆదాలత్‌ను సద్వినియోగం చేసుకొని కేసులను పరిష్కరించుకోవాలని సూచించారు. చిన్న చిన్న విషయాలకు ఘర్షణలతో పెండింగ్ కేసులు పేరుకు పోయాయని రాజీ అయి కలిసి మెలసి ఉండాలని తెలిపారు.



## అమరాతిపై పార్లమెంటులో.. సెల్ఫ్‌గోల్ వేసుకున్న అధికార పార్టీ..!



**కర్నూలు న్యూసిటి, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త:** 2014 ఆంధ్రప్రదేశ్ విభజన తరువాత అధికారంలోకి వచ్చిన చంద్రబాబునాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం అన్ని పార్టీల అంగీకారంతో రాజధాని అమరావతి నిర్మించడానికి నిర్ణయించి అసెంబ్లీలో ప్రతిపాదన చేయగా అప్పటి ప్రతిపక్ష నేత జగన్‌మోహన్‌రెడ్డి ప్రస్తుత ముఖ్యమంత్రి నేడు చెప్పిన మాటను వెనక్కు తీసుకోవడం ప్రజలను మోసగించడమేనని కరూ ్నలు పార్లమెంటు టిడిపి అధ్యక్షులు సోమిశెట్టి విమర్శించారు. ఈసందర ్భంగా ఆయన జిల్లా టిడిపి పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ రాజధాని అమరావతిపై మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తు మార్పుపై ప్రగల్భాలు పలుకుతున్న అధికార పార్టీ పార్లమెంటు ముంగిట బొక్కబోర్ల పడిందని అమరావతి సుప్రీం కోర్టు పరిధిలో ఉన్నందున దానిపై వ్యాఖ్యాలు చేసిన సిఎంపై ధిక్కారణ చర్యలు చేపట్టాలన్నారు. పార్లమెంటులో అమరావతికి సంబంధించి వైసీపీ ఎంపీ విజయాసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానందరాయ్ లిఖీతపూర్వకంగా చెప్పిన సమాధానం జగన్‌రెడ్డి ప్రభుత్వానికి చెంపపెట్టులాంటిదన్నారు. విభజన చట్టానికి సవరణ జరగకుండా మూడు రాజధానుల ఏర్పాటు సాధ్యం కాదన్న విషయం అధికార పార్టీ నాయకులకు సైతం తెలుసన్నారు. అయినప్పటికి మూడు రాజధానులు ఏర్పాటు చేస్తు బిల్లుపెట్టడం, సిఆర్‌డిఎ చట్టాన్ని రద్దుచేయడం తిరిగి బిల్లులు ఉపసంహారించుకోవడం సక్రమంగా ప్రవేశపెడతామని మరోసారి ప్రకటించడం మోసపూరితమన్నారు. ఇప్పటికైనా ప్రజలు జగన్‌రెడ్డి, వైసీపీ నాయకుల రెండు నాలుకల దోరణిని గమనించి వచ్చే ఎన్నికల్లో కార్యసాధకుడు అయిన చంద్రబాబునాయుడును గెలిపించాలని కోరారు.

## జల్సాలకు అలవాటు పడి అంతర్ రాష్ట్ర దొంగలుగా మారారు..!

- ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల్లో దొంగతనాలు, దోపిడీలు, బెదిరింపులు
- ముగ్గురు యువకులు, ఒక వ్యక్తి అరెస్ట్
- రూ.24 లక్షలు విలువచేసే సొత్తు స్వాధీనం
- 60 సెల్‌ఫోన్‌లు, 14 మోటార్‌సైకిళ్లు, రూ.1600 నగదు, 9 మారుణాయుధాలు స్వాధీనం

• వివరాలు 2లో



ఆదోనిటౌన్, ఫిబ్రవరి09, ప్రభాతవార్త ; జల్సాలకు అలవాటుపడి అంతర్ రాష్ట్ర దొంగలుగా మారి ఆంధ్రప్రదేశ, కర్ణాటక రాష్ట్రాల్లో సెల్‌ఫోన్, మోటార్ సైకిళ్ల దొంగతనాలు, రాత్రిపూట బైకు, కార్లలో వచ్చే వారిపై బెదిరించి డబ్బులు దోచుకోవడం, రోడ్డు పక్కన ఆపిన లారీలో నిద్రపోతున్న డ్రైవర్‌ల వద్ద సెల్‌ఫోన్, డబ్బును దొంగలించడం, తిరగబడితే వారిపైన కత్తులు, రాళ్లతో దాడి చేయడం, ఆ ముగ్గురు యువకులు, ఓ వ్యక్తి వృత్తిగా ఎంచుకున్నారు. గురువారం త్రీటౌన్ పోలీసులు, ఆదోని, పత్తికొండ, ఎమ్మిగనూరు రోడ్డు బైపాస్ వద్ద నలుగురిపై దాడి చేసి అరెస్టు చేశారు. ఈ మేరకు స్థానిక త్రీటౌన్ పోలీస్‌స్టేషన్ ఎముందు అరెస్టు చేసిన నలుగురిని, వారి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న 60 సెల్‌ఫోన్‌లు, 14 బైకులు, తొమ్మిది మారుణాయుధాలను, 1600 నగదును స్వాధీనం చేసుకున్నారు. డీయస్పీ వినోద్‌కుమార్ వివరాలను మీడియాకు వివరించారు. డివిజన్ పరిధిలోని కోసిగి మండలం సాతనూరు గ్రామానికి చెందిన వ్యక్తి సికారి ప్రేమేష్ అలియాస్ షిండే బక్కోడు, కౌతాళం గ్రామానికి చెందిన యువకుడు వర్నానాయక్, కర్ణాటక రాష్ట్రం బళ్లారి జిల్లా సంగనకల్ గ్రామానికి చెందిన యువకుడు శ్రీనాయక్‌లు ప్రస్తుతం బళ్లారి జిల్లా సంగనకల్ గ్రామంలో ఉంటున్ననరు. ఈ నలుగురు జల్సాలకు అలవాటుపడి ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల్లో దొంగతనాలు, దోపిడీలకు, బెదిరించడం, ఎదురుతిరిగిన వారిపై కత్తులు, రాళ్లతో దాడి చేయడం, వీరి పనిగా ఎంచుకున్నారు.. గతనెల 24వ తేదిన ఎమ్మిగనూరు రోడ్డులోని 41 అడుగుల ఆంజనేయస్వామి విగ్రహం సమీపంలో రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీలో నిద్రపోతున్న నంద్యాలకు చెందిన డ్రైవర్ పురుషోత్తం వద్ద ఒక సెల్‌ఫోన్, రూ.5 వేలు దొంగలించుకుని ప్రేమేష్ వెళ్తుండగా సదరు లారీ డ్రైవర్ ప్రేమేష్‌ను వెంటపడి పట్టుకున్నాడని తెలిపారు. రెండో ముద్దాయి వర్న తన వద్ద ఉన్న కత్తితో విచక్షణారహితంగా పొడిచి ఆ నలుగురు పారిపోయారన్నారు. పక్కన ఉన్న బీవీఆర్ ఎస్టేట్‌లో దూరి ఒక ఇంటి వద్ద..

## శ్రీశైలం మల్లన్న హుండి ఆదాయం రూ.2.67 కోట్లు



2లో

# పేద మధ్యతరగతి వారికి.. సుకన్య సమృద్ధి ఓ వరంలాంటిది..

**కర్నూలు రూరల్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త ;** కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన పొదుపు పథకాల్లో కొన్ని పాపులర్ స్కీమ్స్ తపాలా శాఖలో ఉన్నాయని.. అందులో సుకన్య సమృద్ధి యోజన ఒకటని.. గురువారం గార్గేపురం మండలంలో పోస్టల్ సిబ్బంది అవగాహన కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈ సందర్గంగా పోస్టల్ ఇన్స్‌పెక్టర్ (ఐపివో) మాట్లాడుతూ..పోస్టల్ సూపరెండెంట్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని.. తల్లిదండ్రులు తమ ఆడ పిల్లల భవిష్యత్తు కోసం ఇప్పటి నుంచే పొదుపు చేయాలంటే ఈ స్కీమ్ ఉపయోగపడుతుంది. ఆడపిల్లల పైచదువులు, పెళ్లిళ్ల కోసం డబ్బు పొదుపు చేయాలనుకునే తల్లిదండ్రులు సుకన్య సమృద్ధి యోజన స్కీమ్ ఎంతగానో ఉపయోగపడుతుందని పోస్టల్ ఐపివో తెలియజేశారు.



కేంద్ర ప్రభుత్వం బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ల కన్నా.. ఎక్కువ వడ్డీ రేట్లు వస్తాయని.. ఫిక్స్‌డ్ డిపాజిట్లు మాత్రమే కాదు, ఇతర చిన్న మొత్తాల పొదుపు పథకాలతో పోల్చి చూసినా సుకన్య సమృద్ధి యోజన స్కీమ్ ద్వారా వచ్చే బెనిఫిట్స్ పేద మధ్యతరగతి వారికి ఎంతగానో ఉపయోగ పడుతుందని. 10 ఏళ్ల లోపు అమ్మాయి పేరు మీద తల్లిదండ్రులు లేదా సంరక్షకులు సుకన్య సమృద్ధి యోజన అకౌంట్ ఓపెన్ చేయొచ్చు.ఆ అమ్మాయికి 18 ఏళ్ల వయస్సు వచ్చిన తర్వాత తనే అకౌంట్ హెూల్డర్ అవుతారు. ఒక కుటుంబం గరిష్టంగా ఇద్దరు అమ్మాయిల పేర్ల మీద సుకన్య సమృద్ధి యోజన అకౌంట్ ఓపెన్ చేయొచ్చు. ఒక వేళ కవలలు, ట్రిప్లెట్స్ పుట్టినట్టైతే ఎక్కువ అకౌంట్స్ ఓపెన్ చేయొచ్చు.సుకన్య సమృద్ధి యోజన అకౌంట్ ఓపెన్ చేసి ప్రతీ నెలా రూ.1,000 చొప్పున జమ చేస్తే ఏడాదికి రూ.12,000 జమ చేయాల్సి ఉంటుంది. 15 ఏళ్లలో జమ చేసే మొత్తం రూ.1,80,000 అవుతుంది. ప్రస్తుత వడ్డీ రేటు ప్రకారం చూస్తే మొత్తం రూ.3,47,445 వడ్డీ లభిస్తుంది. అమ్మాయికి 21 ఏళ్లు పూర్తైన తర్వాత అసలు ం వడ్డీ కలిపి మొత్తం రూ.5,27,445 లభిస్తుందని ఈ సందర్బంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గార్గేపురం పోస్టల్ ఎస్పియంనాగరాజు మేల్ ఓవర్సీస్ శివశంకర్ ఇతర పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నిషేధం .. కాగితాలకే పరిమితం ..!

**తరువాయి..** పల్చటి క్యారి బ్యాగులు, గ్లాసులు, 40మైక్రాన్ల మందం కంటే తక్కువ మందం కలిగిన కవర్లు, ప్లాస్టిక్ వస్తువులను వాడరాదంటూ నిషేధిత ఉత్తర్వులు జారీ చేసింది. అయితే కిందిస్థాయి అధికారులు మాత్రం ఈవిషయాన్ని గాలికి వదిలేశాయి. నిత్యం పల్లెల్లో, పట్టణాల్లో నిషేధిత కవర్లు, వస్తువులు దర్శనమిస్తున్నా అధికారులు మాత్రం కళ్లప్పగించి చూడటం తప్ప ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని పర్యావరణ ప్రేమికులు వాపోతున్నారు. ప్రజల్లో ఈమేరకు అవగాహన కల్పించి వారిని భాగస్వామ్యులను చేయాల్సిన ప్రభుత్వం అధికారులు అటువంటి చర్యలేవి చేపట్టక పోవడంతో ప్లాస్టిక్ నిషేధం నవ్వులపాలవుతోంది. అవగాహన లేమితోనే చదువుకున్న వారు, చదువులేని వారు ప్లాస్టిక్ వాడక ంలో ఎటువంటి తేడా లేదని పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధి కారులు మేల్కొని పర్యావరణానికి పెనుముప్పుగా మారిన ప్లాస్టిక్ వాడకంపై దృష్టి సారించి చర్యలు చేపట్టాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

## జల్సాలకు అలవాటు పడి అంతర్ రాష్ట్ర దొంగలుగా మారారు..!

**తరువాయి..** ఉన్న రెండు మోటార్ సైకిళ్లను దొంగలించుకుని పోయారని తెలిపారు. 2022 అక్టోబర్ నెలలో ప్రేమేష్, మూడో ముద్దాయి వర్షానాయక్‌తో కలిసి కర్నూలు బస్టాండు వద్ద రైల్వే బ్రిడ్జి వద్ద ఒక వ్యక్తి యొక్క మోటార్ సైకిల్‌ను దొంగలించుకుని వెళ్తూ సదరు బైకు యజమానిని బలవంతంగా కాలువలో తోసి మరణానికి కారణమయ్యారన్నారు. అలాగే బుధవారం రాత్రి స్థా ఇక ఎమ్మిగనూరు బైపాస్‌లోని బృందావన్ బార్ అండ్ రెస్టారెంట్ వద్ద 12 మోటార్‌సైకిళ్లను దొంగలించుకుని అక్కడే కల్వరికొండ వద్ద దాచి పెట్టారన్నారు. వేర్వేరు ప్రాంతాల్లో దోచుకున్న సెల్ఫోన్‌లను అమ్ముకుని, కొన్ని సెల్ఫోన్‌లను కల్వరికొండ వద్ద దాచి పెటాట్రని తెలిపారు. అలాగే ఎనిమిదేళ్ల క్రితం కర్ణాటక రాష్టంలోని రాయచూరు హైవే జౌలగిరి గ్రామం రోడ్డు మీద ఆగి ఉన్న కారులోని వ్యక్తిని కత్తులతో బెదిరించి అతని వద్ద రూ.6 లక్షల నగదును ప్రేమేష్, మరొకరు కలిసి కర్ణాటక రాష్టం సిరుగుప్ప దాడిసెగూరు రోడ్డులో రాత్రి ఒంటిగంట సమయంలో ఆగి ఉన్న లారీలో నిద్రపోతున్న డ్రైవర్ వద్ద ఒక సెల్ఫోన్, రూ.20 వేలు నగదును దొంగ లించి, తిరగబడినందుకు ప్రేమేష్ అనే ముద్దాయి డ్రైవర్‌పై కత్తితో తొడపై పొడిచాడని తెలిపారు. ఈ విధంగా కర్ణాటక రాష్ట్రంలోని మాన్వి, గంగావతి, రోడ్డులో తోర్నగల్ రోడ్డులో, సిరిగేరి రోడ్డులోని పెట్రోల్‌బంకు వద్ద, బళ్లారి నుంచి బెంగులూరు రోడ్డులోని పెట్రోల్ బంకు వద్ద, బళ్లారి నుంచి గుంతకల్ రోడ్డులో, గుత్తి నుంచి గుంతకల్‌కు వెళ్లే రోడ్డులో, బెల్గం నుంచి బళ్లారి రహదారిలో, హుబ్లీ నుంచి గదగ్ వెళ్లే రోడ్డులో, కొప్ల బస్టాండువద్ద, ఆంధ్రలోని డోన్ నుంచి గుత్తికి పోయే రోడ్డులో ప్రేమేష్, వర్షానాయక్‌లు కలిసి రాత్రి వేళల్లో రోడ్డుపక్కన ఆగి ఉన్న లారీలో నిద్రపోతున్న డ్రైవర్ లను బెదిరించి వారి వద్ద నుంచి సెల్‌ఫోన్‌లు, నగదును దోచుకున్నారని, వారు తిరగబడినందుకు ముద్దాయిల వద్ద ఉన్న మారుణాయుధాలతో దాడి చేసినట్లు డీయస్పీ తెలిపారు. ఆ నలుగురిని స్థానిక ఎమ్మిగనూరు రోడ్డులోని బైపాస్ వద్ద త్రీటౌన్ పోలీసులు అరెస్టు చేశారని చెప్పారు. వారి వద్ద నుంచి 60 సెల్‌ఫోన్‌లు, 14 మోటార్‌సైకిళ్ళ, 9 మారు ణాయుధాలు, స్టీల్ కత్తెర, రెండు వంకర పిడిబాకులు, రెండు పిడి ఉన్న కత్తులు, ఒకటి మడత ఉన్న స్టీల్ కత్తి, రెండు పొడవైన బాకులు, పొడవైన కత్తి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. 60 సెల్‌ఫోన్‌ల మొత్తం విలువ రూ.12 లక్షలు కాగా, 14 మోటార్‌సైకిళ్ల విలువ రూ.12.14 లక్షలు కాగా, మొత్తం వీటి విలువ రూ.24,15,600 గా ఉందని చెప్పారు. ఈ కేసు నందు ప్రత్యేక బృందంగా ఏర్పడి నేరస్థులను పట్టుకున్న త్రీటౌన్ సీఐ శ్రీరామ్, హెడ్‌కానిస్టేబుల్ ప్రాణేశ్వర్‌స్వామి, పోలీసు కానిస్టేబుళ్ల క్రిష్ణయ్యనాయుడు, నరేంద్ర, వెంకటేశ్వర్లు, వెంకటలక్ష్మి, నభిలను డీయస్పీ అభినందించారు. కేసును ఛేధించినందుకు ఎస్పీ చేతులమీదుగా రివార్డులను అందజేస్తున్నట్లు డీయస్పీ తెలిపారు.

## శ్రీశైలం మల్లన్న హుండి ఆదాయం రూ.2.67 కోట్లు

**శ్రీశైలంప్రాజెక్టు,పిబ్రవరి09,ప్రభాతవార్త :** శ్రీశైల శ్రీభ్రమరాంబా మల్లికార్జన స్వామి,అమ్మవార్ల ఉభయ దేవాలయాల హుండిల లెక్కింపు గురువారంనాడు శ్రీశైలందేవస్థానం కార్యనిర్వహణాదికారి ఎస్.లవన్న ఆద్వర్యంలో లెక్కింపును నిర్వహించడం జరిగింది.ఈక్రమంలోనే దేవస్థానానికి రూ.2,67,88,598/-ల నగదు రాబడిగా లబించింది.ఈ హుండి ఆదాయాన్ని భక్తులు గత 23 రోజులలో సమర్పించడం జరిగింది.ఈ నగదుతో పాటు 301 గ్రాముల 500 మిల్లిగ్రాముల బంగారు,06 కేజీల 500 గ్రాముల వెండి లబించాయి.అదే విధంగా 1,517 యు.ఎస్.ఏ డాలర్లు,కెనడా డాలర్లు 20,యు.ఎ.ఇ.ధిరహమ్స్ 220,సింగపూర్ డాలర్లు 61,ఆస్ట్రేలియా డాలర్లు 50,కెనడ డాలర్లు 20,సింగపూర్ డాలర్లు 04,ఇంగ్లాడు పౌండ్స్ 25,మొదలైన విదేశీ కరెన్సీ కూడా ఈ హుండి లెక్కింపులో లబించాయి.కాగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది.అన్ని విభాగాల అదికారులు,సిబ్బంది,మరియు శివసేవకులు ఈ హుండి లెక్కింపులో పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఓకేషనల్ కోర్సులు ప్రారంభం

**- ఉమ్మడి జిల్లాల్లో 10 పాఠశాలలు ఎంపిక**

**నంద్యాల విద్య, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో ఓకేషన్ కోర్సులు ఏర్పాటు చేసి విద్యార్థులకు వృత్తి విద్యా కోర్సుల ద్వారా జీవితంలో ఉద్యోగ అవకాశాలు పొందెందుకు రాష్ట్రంలోని 130 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఈఏడాది ఓకేషనల్ కోర్సులు ఏర్పాటు చేయాలని రాష్ట్ర సమగ్ర శిక్ష ప్రాజెక్టు డైరెక్టరు సురేష్‌కుమార్ ప్రత్యేక ఉత్తర్వులు ఆర్‌సినం.1875/జిసిడిఓ/2022 మేరకు ఉత్తర్వులు జారీచేశారు. ఈఓకేషనల్ కోర్సులు 6 నుంచి 8 తరగతులకు 9 నుంచి 12 తరగతుల వరకు ఈకోర్సులను చేపట్టనున్నారు. అయా నంద్యాల జిల్లాలోని నందికొట్కూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, డోన్‌లోని బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎమ్మిగనూరులోని బాలికల జిల్లా పరిషత్ పాఠశాల, గోనెగండ్ల, కోసిగి, నందవరం, పత్తికొండ, సి బెలగల్, అస్పరి,కంబాలపాడు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. ఈపాఠశాలల్లో చదివే విద్యార్థులు ఓకేషనల్ కోర్సుల్లో శిక్షణ పొంది భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. నూతన జాతీయ విద్యావిధానం (ఎన్ఇపి) ప్రకారం ఓకేషనల్ కోర్సులను ఏర్పాటు చేస్తున్నట్లు నైపుణ్యత కలిగిన విద్యతో విద్యార్థులను పాఠశాల నుంచి బయటకు పంపేందుకు ఈకోర్సులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించిన గేస్ట్ అధ్యాపకులకు ఓరియేంటేషన్ శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.

## అగ్రో ఏజెన్సీ మందుల దుకాణం తనిఖీ

**నంద్యాల, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త:** పట్టణంలో వ్యవసాయ శాఖ అధికారులు దుకాణాలను అకస్మిక తనిఖీ చేశారు. నంది అగ్రోఏజెన్సీ పురుగు మందుల దుకాణాన్ని వ్యవసాయ అధికారి స్వప్నిక రెడ్డి గురువారం తనిఖీ చేశారు. ఈతని ఖీల్లో దుకాణం వారు కొన్ని పురుగుమందులకు సంబంధించిన సరైన ధృవపత్రాలు చూపలేదు. రూ.35,300ల విలువ గల పురుగుమందులను తాత్కాలింగా అమ్మకం నిలుపుదల చేసినట్లు తెలిపారు. పట్టణంలో ఏవరైనా నకిలీ పురుగుమందులు,విత్తనాలు అమ్మితే తగు చర్యలు తీసుకుంటామన్నారు.తగిన ధృవపత్రాలు చూపాలని వారు కోరారు.

## శెనగలు మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలి

**కర్నూలు మున్సి పాలిటి, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త:** శనగలు మార్క్‌ఫెడ్ ద్వారా క్వింటాలుకు రూ. 7 వేల ప్రకారం కొనుగోలు చేయాలని ఎపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జగన్నాధం డిమాండ్ చేశారు. కర్నూలు వ్యవసాయ మార్కెట్లో ఎపీ రైతు సంఘం అధ్వర్యంలో సిపిఐ కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి అధ్యక్షత ధర్నా నిర్వహించారు. ఈధర్నాను ఉద్దేశించి జగన్నాధం మాట్లాడుతూ జిల్లాలో అలూరు, అదోని, పత్తికొండ మంత్రాలయం, కర్నూలు నియోజకవర్గాల్లో పప్పు శనగ అధికంగా సాగుచేస్తున్నారు. మన పొరుగున వున్న నంద్యాల జిల్లా కూడ విస్తారంగా సాగుచేస్తున్నారు. ఒక ఎకరానికి రూ.30 వేల వరకు సాగుకు ఖర్చుచేస్తున్నారని ఈసంవత్సరం అధిక వర్షాల వల్ల పంట దిగుబడి సరిగా రాకపోవడం, ధర పతనమవడం, ఎరువులు, క్రిమిసంహారక మందుల ధరలు పెరగడం రైతు నడ్డివిరిచిందన్నారు. రైతులను అదుకొని ప్రభుత్వం ఎందుకు ఉన్నట్లు అని విమర్శించారు. రైతు రాజ్యం, రామరాజ్యం అని చిలకపలుకులు చెప్పి అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి రైతులను విస్మరించారని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో రైతులు తగిన బుద్దిచెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి, నగర సహాయ కార్యదర్శులు సి మహేష్, దంబోలం శ్రీనివాసులు, కార్యవర్గ సభ్యులు బిసన్న, అన్వర్, రామాంజనేయులు, శరత్, రైతులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణిస్త్రీలకు భోజన వసతి,పౌష్టికాహారం

**పత్తికొండ,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త :** పోచిమిరెడ్డి సేవాదళ్ ఆద్వర్యంలో గర్భిణి స్త్రీలు,వారి సహాయకులకు గురువారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నందు భోజన వసతి,పౌష్టికాహారం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఆసుపత్రి వైద్యులు సుజాత గర్భిణులకు భోజనం వడ్డించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి నెల 9వ తేదీన ప్రభుత్వ ఆసుపత్రిలో స్కానింగ్ పరీక్షల నిమిత్తం వచ్చే గర్భిణులు,వారి సహాయకులకు పోచిమిరెడ్డి సేవాదళ్ ఆద్వర్యంలో భోజన వసతి కల్పిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమం చేయడం ఎంతో సంతోషదాయమని గర్భిణులు సేవాదళ్ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డుమెంబర్లు లైట్ నాగరాజు,శివ,ఎంపిటిసిలు దేవరగట్టు లక్ష్మి,నెనావత్ సరోజ,మాజీ ఎంపిటిసి గణపతి,సాబ్దిన్,నూర్ భాషా,సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

## గర్భిణిస్త్రీలు ఐరన్ మాత్రలు తప్పక తీసుకోవాలి

**దేవనకొండ,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త :** రక్తహీనత కలిగిన గర్భిణి స్త్రీలు ఐరన్ మాత్రలు తప్పక తీసుకోవాలని వైద్యాధికారి రేష్మ సూచించారు. గురువారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ప్రతి నెలా 9,10తేదీల్లో పిఎంఎస్ఎంఏ కార్యక్రమం నిర్వహించి గర్భిణి స్త్రీలకు వైద్య పరీక్షలు చేయడం జరుగుతుందన్నారు. వైద్యపరీక్షలు చేయడం వల్ల హైరిస్క్ గర్భిణిస్త్రీలను గుర్తించవచ్చన్నారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించి 4హైరిస్క్ కేసులున్నాయని,ప్రతి గర్భిణిస్త్రీ కూడా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనే ప్రసవాలు జరిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ భాగ్యలక్ష్మి,సూపర్‌వైజర్ హనుమంతమ్మలు పాల్గొన్నారు.

## కొలుములపల్లె ఘనంగా వన్నూరుస్వామి ఉరుసు

**బేతంచెర్ల,ఫిబ్రవరి9,ప్రభాతవార్త:** మండల పరిధిలోని పెద్దకొలుములపల్లెలో కొలువైన శ్రీశ్రీశ్రీ వన్నూరుస్వామి గంధం,ఉరుసు మహోత్సవాలు గురువారం వైభవంగా జరిగాయి.మండలంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు స్వామివారికి వివిధ రూపాలలో మొక్కులు చెల్లించుకున్నారు.ఆయా కార్యక్రమాలలో గ్రామ పెద్దలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తాహశీల్దార్ కార్యాలయం ఎదుట ఎపిడబ్ల్యుజెయు ధర్నా

**– కోడుమూరు ఎమ్మెల్యే భేషరుతుగా క్షమాపన చెప్పాలని డిమాండ్**

**కోడుమూరు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త ః** విలేఖరులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన సి.బెళగల్ ఎంపీపీ బొంతల మునెప్పపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం స్థానిక తాహశీల్దార్ కార్యాలయం ఎదుట కోడుమూరు మండల ఎపిడబ్ల్యుజెయు ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా ధర్నానుద్దేశించి మండల ఎపిడబ్ల్యుజెయు అధ్యక్షుడు ఎం.శ్రీనివాసులు మాట్లాడుతూ విలేఖరులను బెదిరించి వార్తలను రాయించుకోవాలనే లక్ష్యంతోనే కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ వ్యవహరిస్తున్నారన్నారు. ఇందులో భాగంగానే సి.బెళగల్‌లో ఇటీవల జరిగిన ఒక పబ్లిక్ మీటింగ్‌లో ఎమ్మెల్యే సమక్షంలోనే ఆయన వర్గీయులైన ఎంపీపీ మునెప్ప విలేఖరులపై అనుచిత వ్యాఖ్యలు చేశారన్నారు. ఇలాంటి ధోరణి వ్యవహరించి విలేఖరులతో వార్తలు రాయించుకోవాలను కోవడం వారి అవివేకానికి నిదర్శనమన్నారు. రాజకీయంగా నేడు ఎంతో మంది దేశ రాజకీయాలలో కీర్తి ప్రతిష్టలు పొందిన వారున్నారు. అలాగే ప్రభుత్వ పరంగా కూడా ఎన్నో ఉన్నతమైన పదవులను అలంకరించిన వారందరినీ గ్రామ స్థాయి నుంచి వారి ఎదుగుదలకు తోడ్పాటు ఇచ్చింది విలేఖరులే అన్న విషయాన్ని గ్రహించుకోవాలన్నారు. బెదిరించడం,అనుచిత వ్యాఖ్యలు చేసి విలేఖరులతో వార్తలు రాయించుకోవాలనే సంస్కృతికి దిగిన వారందరూ తెరమరుగైన నేతల చరిత్రలను తిరగదోడి వాటిని గమనం చేసుకొని వాస్తవస్థితిలోకి రావాలని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్‌కు హితవుపలికారు.

**విలేఖరుల ఆందోళనకు సిపిఐ మద్దతు ః** ప్రభుత్వానికి,ప్రజలకు వారధిగా ఉంటూ నిత్యం జనంలో కలిసి పోతున్న విలేఖరులపై కోడుమూరు ఎమ్మెల్యే వర్గీలయులచే విలేఖరులపై అనుచిత వ్యాఖ్యలను చేయించడం బాధాకర విషయమని కోడుమూరు మండల సిపిఐ కార్యదర్శి బి.రాజు అన్నారు. ఈ ఆందోళనకు తమ పార్టీ పూర్తి స్థాయిలో మద్దత్తును ఇస్తున్నామని ప్రకటించారు. ఇలాంటి సంఘటనలు జరగడం సమాజానికే సిగ్గుచేట న్నారు. విలేఖరులపై భౌతికంగా దాడులు చేయాలనే చూస్తే సహించేది లేదన్నారు. ఈ విషయంపై ఇప్పటికైన కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ ముందుకు వచ్చి జరిగన సంఘటనపై విలేఖరులకు భేషర ఙతుగా క్షమాపన చెప్పాలని డిమాండు చేశారు. అనంతరం విలేఖరులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్య లు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ తాహశీల్దార్ శేషఫణికి వినతిపత్రంను అందజేశారు. స్థానిక ఎపిడబ్ల్యూజెయు నాయకులు నాగేంద్ర,నాగరాజు,సోమేష్,షఫి,నారాయణ,మధు,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## దివాళతీసిన అదాని కంపెనీలకు జగన్ రెడ్‌కార్పెట్ అంతర్యమేమి

**–రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి**

**నంద్యాల రూరల్, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త:** ప్రపంచంలో దేశంలో అదాని కంపెనీలు కుప్పకూలుతున్నాయని ఓ పక్క కోడైకూస్తున్న మంత్రివర్గ సమావేశంలో అదాని కంపెనీలకు జగన్ క్యాబినెట్‌లో భూములు కేటాయించడంలో అంతర్యమేమిటనీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఊకొట్టు శ్రీనివాసులు పేర్కొన్నారు. ప్రపంచ ఆర్థికంగా నాడు అదాని కంపెనీలలో విదేశాల్లో వాటి ఆర్థిక కార్యక్రమాలను నిషేధిస్తుంటే ఏపీలో అదానికి రెడ్‌కార్పెట్ పరవడం ద్వారా జగన్ ఏమి అశిస్తున్నారంటూ ప్రశ్నించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రాపకం కోసమే దివాళ తీస్తున్న కంపెనీలకు జగన్ బాసటగా నిలుస్తున్నారన్నారు. అదాని గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ పవర్ ప్రాజెక్టుకు అనంతపురం జిల్లాలో 400 ఎకరాల కేటాయించడం, విశాఖపట్నంలో అదరణ సంస్థకు కోట్లాది రూపాయల విలువగల 60 ఎకరాల భూమినికేటాయిస్తు క్యాబినెట్ తీర్మాణించడం దుర్మార్గమైనచర్య అని వీటిని వెంటనే రద్దుచేయాలని డిమాండ్ చేశారు. జగన్ అదాని లాంటి అర్థిక నేరగాళ్ళకు వత్తాసు పలకడం అదాని సంస్థలకు లాభం చేకూర్చువిధంగా విధంగా చేయడం దీనిపై సమగ్ర దర్యాప్తు చేయాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## వైద్యశాలలో రోగులకు పండ్లు,బ్రెడ్లు పంపిణీ

**బేతంచెర్ల,ఫిబ్రవరి9,ప్రభాతవార్త:** పీఆర్‌టీయు ఉపాధ్యాయ యూనియన్ ఆవిర్భావ దినోత్సవం సందర్బంగా స్థానిక శేషారెడ్డి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు గురువారం రోగులకు పండ్లు,బ్రెడ్లను యూనియన్ ప్రతినిధులు పంపిణీ చేశారు.మండలంలో యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు వై.వి.సుబ్బారెడ్డి,నాగేశ్వరయ్య, ఆర్.వి.రమణ,పలువురు యూనియన్ సభ్యులు వైద్య సిబ్బందితో కలిసి వైద్యశాలలోని రోగులకు పండ్లు,బ్రెడ్లను పంపిణీ చేయడం జరిగింది.

## ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు వెంటనే విడుదల చేయాలి

**నంద్యాల రూరల్, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త:** ఎస్సీలకు రావాల్సిన సబ్‌ప్లాన్ నిధులను దారిమళ్లించకుండా అర్హులైన వారికి వెంటనే అందజేయాలని మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లం రాజకుమార్ డిమాండ్ చేశారు. పట్టణంలో మాలమహానాడు కార్యాలయంలో వారు మాట్లాడుతూ మాలల ఐక్యత అభివృద్ది కోసం నిరంతరం పాటుపడతామని పేర్కొన్నారు. కొన్ని గ్రామాల్లో నేటికి వివక్షత కొనసాగుతుందని దళితులందరిని అభివృద్ధి చెందేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని పేర్కొన్నారు. ఈసందర్బంగా నూతన కార్యవర్గ సభ్యులను రాష్ట్రనాయకులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జాతీయ అధ్యక్షులు చెన్నయ్య అధ్వర్యంలో ఈకమిటీ ఏర్పాటు అయింది. రాష్ట్ర గౌరవాధ్యక్షులు మేకల లింగస్వామి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లం రాజకుమార్‌ను, నంద్యాల నూతన అధ్యక్షుడిగా అన్నపురెడ్డి దేవదాసు, ఉపాధ్యక్షులుగా రాముడు, రామసుబ్బయ్యలు, డివిజన్ అధ్యక్షులుగా చెన్నయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రతి గ్రామ మండలస్థాయిలో నూతన కమిటీని ఏర్పాటు చేసి మాలల ఐక్యత కోసం పాటుపడతామన్నారు. కార్యమ్రంలో నరసింహు, సరేం ద్ర, ఓబులేసు, తదితరులు పాల్గొన్నారు.

## హత్య రాజకీయాలను ప్రోత్సహిస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని సాగనంపండి

**– టీడీపీ మండల కన్వీనర్ యల్ల నాగయ్య**

**బేతంచెర్ల,ఫిబ్రవరి9,ప్రభాతవార్త:** రాష్ట్రంలో హత్య రాజకీయాలను ప్రోత్సహిస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలని టీడీపీ మండల కన్వీనర్ యల్ల నాగయ్య కోరారు.గురువారం మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా యల్ల నాగయ్య మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్యాపిలి మండలం బావిపల్లె వద్ద కొచ్చెర్వుకు చెందిన తెలుగుదేశం నాయకుడు లద్దగిరి శ్రీనును బుధవారం పట్టపగలే హత్య చేయడం జరిగిందన్నారు.ఇలా రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత ఎన్నో సంఘటనలు చోటు చేసుకున్న యన్నారు. టీడీపీ ప్రభుత్వంలో ఇలాంటి సంఘటనలకు చరమగీతం పాడి ప్రజలను సుభిక్షంగా ఉంచడం జరిగిందన్నారు.రాబోయే ఎన్నికల్లో హత్య రాజకీయాలను ప్రోత్సహిస్తున్న వైసీపీని ఓటు ద్వారా ఇంటికి పంపి సుభిక్ష పాలన అందించే టీడీపీకి పట్టం కట్టాలని ఆయన కోరారు.అనంతరం ఇంటింటికి వెళ్లి ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కరపత్రాలను పంపిణీ చేయడం జరిగింది.ఆయనతోపాటు టీడీపీ నాయకులు మేకల నాగరాజు, రూబెన్, కౌన్సిలర్ రామాంజనేయులు,రామగోపాల్,మాజీ ఎంపిటిసి జాకీరుల్లాబేగ్,ఫయాజ్,లొద్ద శేఖర్, వై.చంద్రశేఖర్,టీడీపీ పట్టణ సమన్వయ కమిటీ ఛైర్మన్ ఉన్నం సుధాకర్,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## గర్భిణులకు వైద్య పరీక్షలు

**గడివేముల, ఫిబ్రవరి09, ప్రభాతవార్త ;** ప్రధానమంత్రి మాతృత్వ సురక్షిత అభియాన్ కార్యక్రమంలో భాగంగా గడివేముల పీహెచ్‌సీలో గురువారంనాడు గర్భిణులకు ఉచితంగా వైద్యసేవలు నిర్వహించారు. ఈ సందర్బంగా గర్భిణులకు వివిధ రకాల పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు మండల వైద్యురాలు డాక్టర్ ఎం.జాబిన్ తెలిపారు. ప్రతినెల 9 మరియు 10వ తేదీన ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, గర్భిణుల కోసం ల్యాబోరేటరీ పరీక్షలు, సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. వీటిని ఉపయోగించుకోవాలని, గర్భిణులు తొమ్మిది నెలల వరకు పోషక విలువలు కలిగిన ఆకుకూరలు, గుడ్లు, పాలు, తృణధాన్యాలు, సీజనల్ పండ్లు తీసుకోవాలని, గర్భిణులకు సూచించారు. నెలకు ఒకసారి ఆస్పత్రికి వచ్చి హెల్త్ చెకప్ తప్పనిసరిగా చేయించుకోవాలని వైద్యురాలు సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, గర్భిణులు పాల్గొన్నారు.

## దత్తాత్రేయస్వామివారికి విశేష పూజలు

**శ్రీశైలంప్రాజెక్టు,పిబ్రవరి09,ప్రభాతవార్త :** లోక కలా ్యణంకోసం దేవస్థానం గురువారంనాడు ఆలయప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద నెలకొని ఉన్న శ్రీదత్తాత్రేయస్వామివారికి విశేషపూజలను నిర్వహించడం జరిగింది.కాగా దేవస్థానసేవగా(సర్కారిసేవగా)ఈ కైంకర్యం జరిపించబడింది.ఈ పూజా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహగణపతిపూజను జరిపించబడింది.ఆ తరువాత దత్తాత్రేయసా ్వమివారికి పంచామృతాభిషేకం,విశేష పూజలు నిర్వహించబడ్డాయి.లోకోద్దరణకోసమై బ్రహ్మ,విష్ణు,మహేశ్వరులు ఒకే ్వరూపములో దత్తాత్రేయునీగా అవతరించారు. దత్తాత్రేయస్వామివారు కలియుగంలో గోదావరితీరాన పిఠాపురంలో శ్రీపాదవల్లభునిగా జన్మించారు.వీరు ఒకసారి శ్రీశైలక్షేత్రంలోనే చాతుర్మాస్య వ్రతాన్ని ఆచరించినట్లుగా గురుచరిత్రలో చెప్పబడింది.

## విలేకర్లను దుర్భాషలాడిన ఎంపిపిపై చర్యలు తీసుకోవాలి

**ఆలూరు,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త :** విలేకర్లను దుర్భాషలాడిన సి బెళగల్ ఎంపిపిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఏపియుడబ్ల్యుజే జిల్లా ఉపాధ్యక్షులు చంద్రమోహన్ అన్నారు. గురువారం ఆలూరు తహశీల్దార్ కార్యాలయం ముందు సి బెళగల్ ఎంపిపి విలేకర్లను దుర్భాషలాడిన వైఖరిని నిరసిస్తూ వెంటనే విలేకర్లకు క్షమాపణ చెప్పాలని అలాగే ఎంపిపి పదవి నుండి తొలగించాలని తహశీల్దార్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి తహశీల్దార్ మల్లికార్జునకు వినతిపత్రం అందచేశారు. ఆలూరు జర్నలిస్టులు క్రిష్ణ,బద్రి,సోము, మునిస్వామి,గోపాలుడు,రాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలంకు బయలుదేరిన శివస్వాములు

**ఆస్పరి,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త :** మండల పరిధిలోని బిణిగేరి గ్రామంలో శివమాల ధరించిన శివభక్తులు గురువారం స్థానిక పంచలింగేశ్వర స్వామి ఆలయంలో నిర్వాహకులు శ్రీనివాసనాయన 13మందికి ఇరుముడి కట్టారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ 41రోజులు ఎంతో నీష్టగా శివమాల ధరించి శివ భక్తులుగా నిర్వర్తించుకోవడం ఎంతో మంచిదన్నారు. ముందుగా పంచలింగేశ్వర స్వామి ఆల యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పంచలింగేశ్వర స్వామి ఆల యం నుండి శివస్వాములు సాయిబాబా దేవాలయం వరకు మేళతాళాలతో ఊరేగి ంపుగా వచ్చి అక్కడి నుండి శ్రీశైలంకు బయలుదేరారు. శ్రీశైలంలో సర్వదర్శనం దర్శించుకుంటామని తెలిపారు.వీరేష్,సుధా,గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల...

**: ఎన్నికల సంఘం....**

**కర్నూలు క్రైమ్,ఫిబ్రవరి,09,ప్రభాతవార్త ః** ఏపీలో ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేసిందన్నారు.మూడు గ్రాడ్యుయేట్ రెండు టీచర్ ఎమ్మెల్సీ స్థానాలకు నోటిఫికేషన్ టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాలు ప్రకాశం నెల్లూరు చిత్తూరు కడప అనంత పురం కర్నూలు పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ స్థానాలు.ప్రకాశం నెల్లూరు చిత్తూరు కడప అనంతపురం కర్నూలు శ్రీకాకుళం విజయనగరం విశాఖపట్నం ఫిబ్రవరి 16న నోటిఫికేషన్ మార్చి 13న పోలింగ్ మార్చి 16న కౌంటింగ్.

## మారెళ్ల ఊరిదేవర మహోత్సవం

**తుగ్గలి,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త :** మండల పరిధిలోని మారెళ్ల గ్రామంలో 21,22వ తేదీల్లో శ్రీ సుంకులమ్మ,శ్రీ పెద్దమ్మ,శ్రీ మారెమ్మ అవ్వల ఊరిదేవర మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని ఆ గ్రామ పెద్దలు,ప్రజలు తెలిపారు. కావున ప్రజలందరు ఈ దేవర మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి దేవతల ఆశీర్వాదం పొందాలన్నారు.

## మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**– జనసేన ఆలూరు నియోజకవర్గ ఇంచార్జ్ తెర్నేకల్ వెంకప్ప**

**ఆలూరు,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త :** అప్పుల భాద తాళలేక ఆత్మహత్య చేసుకున్న మండల పరిధిలోని హత్తిబెళగల్ గ్రామానికి చెందిన రైతు గంటె ఈరన్న కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని జనసేన పార్టీ ఆలూరు నియోజకవర్గ ఇంచార్జ్ తెర్నేకల్ వెంకప్ప అన్నారు. గురువారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ అప్పుల భాదతో ఆత్మహత్య చేసుకున్న కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే రూ.20లక్షలు ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. మృతిచెందిన రైతు కుటుంబానికి తెర్నేకల్ వెంకప్ప తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## ఎరువుల, పురుగుమందుల దుకాణాల తనిఖీ

**మహానంది, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త:** మహానంది మండలం గాజులపల్లెలో ఎరువుల, పురుగుమందుల దుకాణాలు తనిఖీచేసినట్లు మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఈతనిఖీల్లో భాగంగా దుకాణాల అనుమతులున్నాయా లేదా, ఎరువులు, పురుగుల మందులు అనుమతులున్న దుకాణాదారులు మాత్రమే అమ్మాలని హెచ్చరించారు. ఎరువుల బస్తాపై వున్న రేటుకన్నా ఎక్కువ ధరకు విక్రయించరాదని అలా ఏవరైన ఎక్కువ ధరలకు విక్రయిస్తే వారి లైసెన్స్‌ను సస్పెండ్ చేయడం జరుగుతుందన్నారు. ఎరువుల దుకాణాదాలు ఖచ్చితంగా రైతులకు రసీదులు ఇవ్వాలని దుకాణాదారులకు తెలియజేసినట్లు ఆయన తెలిపారు.

## భక్తజనంతో పోటెత్తిన రామతీర్థం

**ఆస్పరి,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఆస్పరి సమీపాన రామతీర్థం కొండల్లో వెలసిన శ్రీ వేదమాత గాయత్రీ మాత 20వ వార్షికోత్సవం రెండోరోజు కావడంతో రామతీర్థం భక్తజనంతో పోటెత్తింది. గురువారం ఉదయం అమ్మవారి ఆలయంలో శ్రీనివాసశర్మ,రూపామోహన్‌శర్మల ఆద్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి అభిషేకాలు,ప్రాతఃకాల పూజ,కుంకుమార్చన,మహా మంగళారతి తదితర పూజలు నిర్వహించారు. సాయంత్రం 4గంటలకు సద్గురువులచే సత్సంగం ప్రసంగించారు. అనంతరం అమ్మవారి హంస పాదాలను పల్లకిసేవను దేవాలయం నుండి శంకరబండ గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. జలపుష్పా దివాహనం, భజన కార్యక్రమం నిర్వహించారు. గ్రామపెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## నేడే పట్టుబడిన వాహనాలు వేలం

**నంద్యాల క్రైం, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త:** నంద్యాల సబ్‌డివిజన్ పరిధిలో అక్రమంగా మద్యం తరలిస్తు పట్టుబడిన వాహనాలను వేలం వేస్తున్నట్లు నంద్యాల సబ్ డివిజన్ పోలీస్ అధికారి మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్‌కార్యాలయం ఎదురుగా మైదానం నందు 10వ తేది జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి అదేశాల మేరకు పోలీసుల అధ్వర్యంలో వేలం పాటలు వేయనున్నట్లు తెలిపారు. మొత్తం 24 బైకులు, ఆటోలు 11, కార్లు 6 మొత్తం 41 వాహనాలు వేలం వేయనున్నారు. వేలం పాటలో పాల్గొని గెలుపొందిన వాహనం దక్కించున్న వ్యక్తి వేలం పాట యొక్క డబ్బుతో పాటు జిఎస్టీ చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. మరిన్నివివరాల కోసం నంద్యాల త్రీటౌన్ పోలీస్‌స్టేషన్ కానిస్టేబుల్ మాదవ్ 9490602431ను సంప్రదించాలని తెలిపారు.

## వేదావతి ప్రాజెక్టు నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయాలి

**ఆలూరు,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త :** ఆలూరు నియోజకవర్గ ప్రజల చిరకాల స్వప్నమైన వేదావతి ప్రాజెక్టు నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయాలని తెలుగురైతు కమిటీ రాష్ట్ర కార్యదర్శి నారాయణరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని ఆయన నివాసంలో విలేకర్లతో మాట్లాడుతూ తెదేపా హయాంలో వేదావతి ప్రాజెక్టు మంజూరైందన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చాక కొన్నిచోట్ల మాత్రమే పైప్‌లైను వేసి నిర్మాణ పనులు అరా ్థంతరంగా నిలిపివేశారన్నారు. వేదావతి ప్రాజెక్టు పూర్తయితే నియోజకవర్గం సస్యశ్యామలం అవుతుందని రైతన్నలు ఆశాభవం వ్యక్తం చేస్తున్నారన్నారు.వేదావతి ప్రాజెక్టు సామర్థా ్యన్ని పెంచి,నిధులు కేటాయించి ప్రాజెక్టు నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయాలని వారు పేర్కొన్నారు.

## నాణ్యమైన ఆహారాన్ని అందించకపోతే చర్యలు

**వెల్దుర్తి,ఫిబ్రవరి9,ప్రభాతవార్త :** విద్యార్థులకు మధ్యాహ్నభోజనం(జగనన్న గోరుముద్ద)లో నాణ్యమైన ఆహారాన్ని అందించకపోతే చర్యలు తప్పవని ఎంఇఓ ఇందిర అన్నారు.మండలంలోని అల్లుగుండు ఎంపిపిఎస్ పాఠశాలను గురువారం ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆమె పాఠశాలలో రికార్డులు,విద్యార్థుల హాజరుపట్టికను పరిశీలించారు.ఎఫ్ఏ 3 పరీక్షల నిర్వహణ,వర్క్‌బుక్ స్టేటస్‌పై హెచ్ఎంను అడిగి తెలుసుకున్నారు.పాఠశాలలో మౌలికవసతులపై ఆరా తీశారు.

## అధికారుల నిర్లక్ష్యంతో పచ్చని చెట్లు నరికివేత..

**పత్తికొండ,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త :** అధికారుల నిర్లక్ష్యంతో పచ్చని చెట్లు నరికివేతకు గురవుతున్నాయని బిజెపి ఓబిసి మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు బి బ్రహ్మయ్య అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ 1994లో వాటర్ షెడ్ పథకం కింద అప్పటి వాటర్ షెడ్ చైర్మన్,బిజెపి నాయకులు బాలరంగస్వామి పత్తికొండ నుండి హోసూరు పొలిమేర వరకు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఆనాటి మొక్కలు పెద్ద వృక్షాలై పత్తికొండ,హోసూరు ప్రజలకు ఎంతో నీడనిస్తున్నాయన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చెట్లను వేల కోట్లు ఖర్చుపెట్టి నాటుతున్నారన్నారు. నేడు అధికారుల నిర్లక్ష్యంతో నేడు రోడ్డు నందు చాలా నిరాశ కలిగించే విధంగా ప్రభుత్వ అధికారులు వ్యవహరిస్తున్నారన్నారు. చెట్లు పెంచడానికి సంవత్సరాలు పడుతుందని నరకడానికి ఒక్క నిమిషం చాలన్నారు. ఫారెస్ట్ అధికారులు మొద్దు నిద్ర వీడి చెట్లు నరికేస్తున్న కాంట్రాక్టర్‌పై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న ఏమ్మెల్యే శిల్పా

**శ్రీశైలంప్రాజెక్టు,పిబ్రవరి09,ప్రభాతవార్త :**

శ్రీశైలం మహపుణ్యక్షేత్రంను గురువారంనాడు శ్రీశైలం నియోజకవర్గం ఏమ్మెల్యే శిల్పాచక్రపాణిరెడ్డి శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనార్థం శ్రీశైలంకు చేరుకునా ్నరు. ఈక్రమంలో వారికి ఆలయ రాజగోపురం వద్ద అలయ ఆదికారులు,అర్చకస్వాములు సంప్రదాయ బద్దంగా సాదర స్వాగతం పలికారు.తదుపరి ఆదికారులు శ్రీస్వామి అమ్మవార్ల ఉభయ దేవాలయాలను దర్శించుకోని పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం అమ్మవారి అలయ ప్రాకారమండపంలో అర్చకస్వాములు,వేదపండింతులు వేదమంత్రాలు వల్లించి తీర్థప్రసాదాలును అందించారు.తదుపరి ఆలయ ఈఓ లవన్న శేషవస్త్రలతో సత్కరించి,లడ్డూప్రసాదాలను అందజేసారు.

## రాజేశ్వరి ఆత్మహత్యకు కారకుడైన బోయ శ్రీరాములుపై హత్యకేసు నమోదు చేయాలి

**హొళగుంద,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త :** కురువ రాజేశ్వరి ఆత్మహత్యకు కారకుడైన బోయ శ్రీరాములుపై హత్యకేసు నమోదు చేయాలని మాదాసి-మాదారి కురువ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. గురువారం హొళగుందలో మాదాసి-మాదారి కురువ సంఘం నాయకులు విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యువనాయకుడు దర్గప్ప,వందవాగిలి సర్పంచ్ భర్త శేషప్పలు మాట్లాడుతూ ఆస్పరి మండలం అట్టేకల్ గ్రామంలో ఈ నెల 1న కురువ రాజేశ్వరి మామ,భర్త వెంకటేష్‌లు పొలంలో పని చేస్తుండగా బోయ శ్రీరాములు అనే వ్యక్తి కురువ రాజేశ్వరిని బలత్కారం చేయడానికి ప్రయత్నించాడన్నారు. ఈ అవమానం భరించలేక కురువ రాజేశ్వరి పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడింది. కుటుంబ సభ్యులు మెరుగైన చికిత్స కోసం కర్నూలు ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ చికిత్స పొందుతూ ఈ నెల 6న మృతి చెందిందన్నారు. రాజేశ్వరి ఆత్మహత్యకు కారకుడైన బోయ శ్రీరాములుపై హత్య కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. లేనిపక్షంలో జిల్లావ్యాప్తంగా రాస్తారోకో,ధర్నా,ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వందవాగిలి గాదిలింగప్ప,ఎల్లార్తి సర్దార్, పెద్దహ్యాట రామాంజిని, పెద్దవీరేష్,నాగప్ప,పెద్దహ్యాట మల్లయ్య,వసికేరి శివబసవ,బేల్దార్ పంపా,ఎల్లార్తి ఆదిశేషి,నెరణికి మహేష్,శేఖర్,మల్లి,శేషి, అడివప్ప,సిద్ద పాల్గొన్నారు.

## శ్రీశైలంకు పాదయాత్రగా బయలుదేరిన శివస్వాములు

**ఆలూరు రూరల్,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త :** మండల పరిధిలోని తుంబళబీడు గ్రామానికి చెందిన శివస్వాములు శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకునేందుకు గురువారం శివనామ స్మరణతో పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా గ్రామంలోని బసవేశ్వర స్వామి దేవాలయం నందు వేకువజాము నుండే స్వామి వారికి పంచామృతాభిషేకం,బిల్వార్చన,శివాష్టోత్తర, శతనామవలి, మహామంగళారతి తదితర విశిష్టపూజలు నిర్వహించారు. అనంతరం శివస్వాములు మాట్లాడుతూ గత కొన్నేళ్ల నుండి తమ గ్రామం నుండి ఎంతోనిష్టతో శివమాల ధరించి పాదయాత్రతో మల్లికార్జున స్వామి దర్శించుకోవడానికి వెళ్లడం ఆనవాయితీ అన్నారు. అందులో భాగంగానే శ్రీశైలంలో వెలసిన మల్లికార్జున, భ్రమరాంభికలను దర్శించుకునేందుకు పాదయాత్రగా వెళ్తున్నట్లు తెలిపారు.

## ప్రజాస్వామ్యంలో పాదయాత్రలు చేస్తారు, సభలు పెట్టుకుంటారు

**కర్నూలు న్యూసిటీ, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త:** నెల్లూరు జిల్లాలో జరుగుతున్న యువగళం పాదయాత్రలో భాగంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షుడు దూండి రాకేష్‌పై సిఐ చేయి చేసుకోవడం దుర్మార్గమని దీనిని నెల్లూరు పార్లమెంటు వాణిజ్య విభాగం పూర్తిగా ఖండిస్తుంది. వెంటనే ఆ సిఐ మీద యాక్షన్ తీసుకోవాలని డిజిపిని కోరుతున్నామన్నారు. సిఐ వైసీపీ నాయకుల్లా వ్యవహరించడం చాల బాధకరమన్నారు. ఇది ప్రజాస్వామ్యం ప్రజాస్వామ్యంలో పాదయాత్రలు చేసుకుంటారు, సభలు పెట్టుకుంటారు అయితే కానీ ఈవిధమైన దౌర్జన్యం చేయడం, చేయి చేసుకోవడం ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధం. ఇది సరికాదని నెల్లూరు పార్లమెంటు విభాగం ఖండిస్తుందన్నారు. నారా లోకేష్ యువగళం పాదయాత్రని చూసి అక్కడకు వచ్చే ప్రజలు కార్యకర్తలను చూసి ఓర్వలేక అడుగడుగునా అటంకాలు సృష్టించడం, నాయకుల్ని, ప్రజలను బెదిరించడం ఇది మీలో ఉండే భయాన్ని సూచిస్తుంది. ఈవిధమైన చర్యలు రాజ్యాంగ విరుద్దంగా ఉన్నాయి. వెంటనే ఆ సిఐపై చర్యలు తీసుకోవాలని టిడిపి రాష్ట్ర పార్టీ కార్యదర్శి నంద్యాల నాగేంద్ర పేర్కొన్నారు.

## గర్భిణి స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలి

**ప్యాపిలి ఫిబ్రవరి9(ప్రభాతవార్త):** గర్భిణి స్త్రీలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని డాక్టరు నుస్రత్ యు జోహరా కోరారు. మండల పరిధిలోని జలదుర్గం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ప్రధానమంత్రి మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా గర్భిణి స్త్రీలకు పరీక్షలను నిర్వహించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. ఈ సందర్భంగా డాక్టరు మాట్లాడుతూ పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు ఆసుపత్రిలోనే ప్రసవాలు చేయించుకోవాలని కోరారు. ఆసుప త్రికి వచ్చిన గర్భిణి మహిళలకు గార్లదిన్నె సర్పంచ్ సీమ మనోహరమ్మ, కెడిసిసిసి డైరెక్టరు సీమ సుధాకర్‌రెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ దీవనమ్మ, ఎంపిహెచ్‌వో రంగస్వామి, సూపర్‌వైజర్ షాహిదాబేగం, ఎల్‌డిసి చంద్రశేఖర్, స్టాఫ్‌నర్సులు సునందదేవి, సునీతాబాయి, ఆరోగ్య కార్యకర్తలు, ఎంఎల్‌హెచ్‌పిలు, ఆశా కార్యకర్తలు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో వెన్నుపూస రవీంద్రరెడ్డిని గెలిపించాలి

**హొళగుంద,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త :** పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నుపూస రవీంద్రరెడ్డిని గెలిపించాలని వైసిపి యువ నాయకులు ఎస్‌కె గిరి,హొళగుంద మండల ఎమ్మెల్సీ ఇంచార్జ్,ఎంపిటిసి మల్లికార్జునలు అన్నారు. గురువారం స్థానిక బస్టాండ్,టీస్టాల్,ప్రభుత్వ కార్యాలయాల నందు జన సంచార ప్రాంతాల్లో ప్రచారం నిర్వహిస్తూ గోడపత్రికలు అతికించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు మర్చిలో జరగబోయే గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో బరిలో ఉన్న పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థిని వెన్నుపూస రవీంద్రరెడ్డిని గెలిపించుకోవాలన్నారు. ఉద్యోగులు, విద్యార్థులు మీ అమూల్యమైన ఓటును వెన్నుపూస రవీంద్రరెడ్డికి వేసి గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తనయుడు ఈసా,సింగిల్‌విండో చైర్మన్ మేలిగిరి మల్లికార్జున,ఎంపిటిసి ఉరుకుందప్ప,మాజీ ఎంపిటిసి కెంచప్ప, మరిమల్ల,రమేష్,వీరేష్,ఆనంద్,భాష తదితరులున్నారు.

## ముగిసిన దస్తగిరి స్వామి ఉరుసు

**ఆస్పరి,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త :** మండల పరిధిలోని ములుగుందం గ్రామంలో 267వ ఉరుసు ఉత్సవాలు మూడురోజుల పాటు అత్యంత వైభవంగా నిర్వహించుకున్నారు. గురువారం జియారత్ కావడంతో స్వామి వారి దర్గాలో స్వామి వారి సమాధికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉదయం స్వామి వారి అశ్వానికి ఆభరణాలను అలంకరించి గ్రామపురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఈ జియారత్‌తో ఉరుసు ఉత్సవాలు ముగిశాయి. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ సభ్యులు వెంకటరెడ్డి,కృష్ణమూర్తి, నర్సి రెడ్డి,వెంకట రామయ్య,స్వామి వారి ముని మనవళ్లు సత్తార్‌సాహెబ్,రోషన్ పీరా సాహెబ్, హఫీజ్ రహింతుల్లా సాహెబ్,అహ్మద్ హుసేన్ సాహెబ్,దాదా పీర్ సాహెబ్, షంషుద్దీన్ సాహెబ్,గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## దేశీయ కోళ్ళ పెంపకంపై శిక్షణా

**నందికొట్కూరు,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త:** ఈ నెల 10వ తేదీ నుండి 23వ తేదీ వరకు దేశీయ కోళ్ళ పెంపకంపై శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లుగా ఎస్.ఆర్.ఇ.డి ఎన్.జి.ఓ.సంస్థ అధ క్షులు ఏ.దామోదర్‌రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక జైకిసాన్ పార్కులో నాబార్డ్ ఏపి రీజినల్ ఆఫీస్ వారి మైక్రో ఎంటర్‌ప్రైజెస్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం క్రింద కార్యక్రమం నిర్వహించారు. కేవలం శిక్షణనే కాకుండా కోళ్ళ పెంపకం కోసం మార్కెటింగ్ మరి ఋణాలు(తిరిగి చెల్లింపు), ప్రోత్సాహాలు కల్పిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.యం. సత్నుఆరాయణ, కెడిసిసి బ్యాంక్ మేనేజర్ సరోజిని, మున్సిపల్ మేనేజర్ బేబి, మెప్మా టి.ఎం.సి.శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ జలకళ ద్వారా రైతులకు ఉచితంగా బోర్లు

**తుగ్గలి,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం వైఎస్సార్ జలకళ ద్వారా రైతులకు ఉచితంగా బోర్లు వేయడం జరుగుతుందని వైస్ ఎంపిపి ఎర్రనాగప్ప, సచివాలయ కన్వీనర్ గుంత రఘు,వ్యవసాయ సలహామండలి చైర్మన్ సోమశేఖర్‌రెడ్డిలు పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని జొన్నగిరి గ్రామంలో వైఎస్సార్ జలకళ ఉచిత బోర్లను ఆ గ్రామ పంచాయతీ టిపి ప్రసాద్,ఫీల్డ్ అసిస్టెంట్ సుంకప్పలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలన్ని అమలు చేసి అర్హులందరికి సంక్షేమ పథకాలను అందిస్తున్నారని తెలిపారు. వైఎస్సార్ జలకళ పథకం ద్వారా రైతుల కోసం మరో అడుగు ముందుకేసి సన్న,చిన్నకారు రైతులకు సాగునీరు అందించడమే లక్ష్యంగా ఈ పథకాన్ని అమలు చేస్తూ రైతులకు ఎంతగానో ప్రయోజనం చేకూర్చే విధంగా అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు దివాకర్,తేరప్ప,వైకాపా నాయకులు,రైతులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టరు చేతుల మీదుగా సేవాఘడ్ పోస్టర్ విడుదల

**నంద్యాల క్రైం, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త:** బంజరాల అరాధ్యదైవం సత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 284వ జయంతిని సందర్భంగా ఛలో సేవాఘడ్ పోస్టర్‌ను, ఆహ్వాన పత్రికలను నంద్యాల జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ చేతుల మీదుగా గురువారం విడుదల చేయడం జరిగింది. ఈనెల 14, 15 తేదిల్లో బంజారాల పుణ్యక్షేత్రమైనటువంటి సేవాఘడ్ జరుగు ఉత్సవాలను బంజారలందరు పాల్గొని భగవంతుని అశీస్సులను పొందాలని ఆల్ ఇండియా బంజారాల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెంకటరమణ నాయక్ పిలుపు నిచ్చారు. రాష్ట్రంలోని గిరిజనుల అరాధ్యదైవమైన సత్‌శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలకు ప్రభుత్వం



సెలవుదినంగా ప్రకటించాలని కోరారు. జిల్లాలో ఉన్న బంజరాలు ప్రతి ఒక్కరు పాల్గొని ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు. బిలావత్ శంకర్ నాయక్, విక్రంసింహానాయక్, కృష్ణనాయక్, విజయానాయక్, సుధాకర్‌నాయక్, నాగేష్ నాయక్, అశోక్ నాయక్, వెంకటేశ్వర్‌నాయక్, తిరుపాల్‌నాయక్, గోపాల్ నాయక్, రామునాయక్, నాయక్ రాముడు,పవన్ నాయక్,రాము నాయక్‌స్వామి, రాంనాయక్, ఎస్‌కె బాలనాయుడు పాల్గొన్నారు.

## కాశీవిశ్వేశ్వర స్వామికి అభిషేకం - 19న శివపార్వతుల కళ్యాణం.. గురుస్వామి భవాని శంకర్



**ఎమ్మిగనూరు క్రైం,ఫిబ్రవరి 09 ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు పట్టణంలోని శ్రీ వెంకటసాయి దేవాలయం నందు వెలసిన శ్రీవెంకటసాయి శివాశ్రమంలో శ్రీకాశీ విశ్వేశ్వర స్వామి వారికి అభిషేక కార్యక్రమాలను గురుస్వామి భవాని శంకర్ అధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా శివ భక్తులు శివాలయంలో కాశీవిశ్వేశ్వరుడి నామ్మస్మరణతో ధాన్యం చేస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాశీవిశ్వేశ్వరుడికి ముందుగా పాలు, నెయ్యి, గంధం,పెరుగు, తేనే, జలాభిషేకం చేసి ప్రత్యేక పుష్పాలతో అలంకరించి అక్షింతలతో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తి పాటలతో దాదాపు గంటన్నరపాటు శివ భక్తులు పూజలు నిర్వహించారు. అనంతరం గురుస్వామి భవాని శంకర్ శివ భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేసి అక్షింతలతో ఆశీర్వదించారు. అదేవిధంగా ఈనెల 19వ తేదిన శ్రీ శివపార్వతుల కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 18వ తేది శనివారం మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా శ్రీ లలితాదేవి సమేత కాశీవిశ్వేశ్వర స్వామి వారికి రాత్రి 9గంటల నుండి భక్తాదుల స్వహస్తాలతో పంచామృతాభిషేకం, 19వ తేది ఆదివారం ఉదయం 10 గంటలకు శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం, మధ్యాహ్నం 1గంటకు అన్నదాన కార్యక్రమం, సాయంత్రం 5గంటలకు శివపార్వతుల గజ,చంద్రప్రభ వాహనసేవ మహోత్సవం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కావున భక్తులు పై కార్యక్రమంలో పాల్గొని స్వామి అమ్మవారుల కృప పొందగలరని తెలిపారు. పూజా వచ్చే భక్తులు సంప్రదాయ దుస్తులు ధరించి రావాలని కోరారు.

## నిర్మాణాల పనులు వేగవంతం చేయండి

:- ఎంపిడిఓ సుధాకర్‌రాజు,హౌసింగ్ డిఈ ఆదినారాయణ

**చిప్పగిరి,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త :** జగనన్న కాలనీలో లబ్దిదారులు ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని ఎంపిడిఓ సుధాకర్‌రాజు,హౌసింగ్ డిఈ ఆదినారాయణలు లబ్దిదారులకు సూచించారు. గురువారం మండల కార్యాలయంలో హౌసింగ్ అధికారులు, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఏరూరు,బంటనహాల్ గ్రామాల్లో జగనన్న కాలనీలో నిర్మాణాలు పరిశీలించారు. ఈ సందర్భంగా హౌసింగ్ డిఈ మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణాల్లో వెనుకబడిన కాలనీలను త్వరగా పూర్తిచేసేలా హౌసింగ్ అధికారులు,ఇంజనీరింగ్ అసిస్టెంట్లు అవగాహన కల్పిస్తూ ప్రయత్నం చేయాలన్నారు. నిర్మాణంలో జాప్యానికి గత కారణాలను తెలుసుకుని లబ్దిదారులు ఇల్లు నిర్మించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇల్లు నిర్మించుకునే వారికి ప్రభుత్వం సిమెంటు,



స్టీలు,ఇసుక అందిస్తుందన్నారు. ఇప్పటివరకు ఇంటి నిర్మాణం చేపట్టని లబ్దిదారులు వెంటనే ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించాలన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ అధికారులు భవ్య,అంజలి,సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్స్, అసెంబ్లీ బూత్ కన్వీనర్ రాజన్న పాల్గొన్నారు.

## గ్రామాల్లో పొలంబడి కార్యక్రమం



యాగంటిపల్లె గ్రామంలో పొలంబడి కార్యక్రమం నిర్వహిస్తున్న ఏవో

**బనగానపల్లె,ఫిబ్రవరి9,ప్రభాతవార్త:** మండలంలోని పాతపాడు,యాగంటిపల్లె గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి సుబ్బారెడ్డి ఆర్‌బికేలను సందర్శించి పంటల నమోదు కార్యక్రమాన్ని గురువారం పరిశీలించారు. నమోదు చేయబడిన పంటలకు ఈకేవైసీ చేయించుకోవాలని రైతులకు ఆయన తెలియజేశారు.అలాగే యాగంటిపల్లె గ్రామంలో ఏర్పాటుచేసిన పొలంబడి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.ఇందులో భాగంగా గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకుడు బండి బ్రహ్మానందరెడ్డి మరియు గ్రామ రైతు సోదరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వ్యవసాయాధికారి సుబ్బారెడ్డి, వైసీపీ నాయకులు బండి బ్రహ్మానందరెడ్డిలు మాట్లాడుతూ వివిధ పంటల దిగుబడులను పరిశీలించి పంట కోసిన తరువాత తీసుకోవాల్సిన చర్యల గురించి రైతులకు తెలిపారు.ముఖ్యంగా పొలంబడి ద్వారా రైతులు స్వయం నిర్ణయాధికారి పొంది తక్కువ పెట్టుబడి నాణ్యమైన అధిక దిగుబడులు సాధించాలని తెలియజేశారు.ముఖ్యంగా ఈ సంవత్సరం మొక్కజొన్న,వరి,జొన్న,మిరప తదితర పంటలు మంచి దిగుబడి రావడంతో మరియు మంచి మద్దతు ధర ఉండడంతో రైతులు సంతోషం వ్యక్తం చేసినట్లు వారు తెలిపారు.తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయాన్ని పొందాలని వారు రైతులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకురాలు శ్వేతా,వ్యవసాయ విస్తరణాధికారి ఓబులేసు,గ్రామ రైతులు ప్రసాదరెడ్డి,కళాధర్‌రెడ్డి,భాస్కర్‌రెడ్డి, పరమేశ్వరరెడ్డి,నాగార్జునరెడ్డి, దస్తగిరి,సుబ్బారెడ్డి,సుధాకర్‌రెడ్డి,ప్రతాప్‌రెడ్డి,శివరామిరెడ్డి పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకం నిర్వహకులపై చర్యలు తీసుకోవాలి



**ప్యాపిలి ఫిబ్రవరి9(ప్రభాతవార్త):** విద్యార్దుల కడుపు కొట్టి కాసులుగా మార్చుకుంటున్న మధ్యాహ్న భోజన పథకం నిర్వహకులపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నిరంజన్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మధుశేఖర్‌లు డిమాండ్ చేశారు. ప్యాపిలిలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి విద్యార్దులకు నాసిరకపు భోజనాన్ని వడ్డిస్తున్న ఏజన్సీపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం తాహసిల్దార్‌కు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏజన్సీ నిర్వహకులు మాత్రం 350 మందికి భోజనం తయారు చేశామని చెపుతున్నారని, కాని 120 మందికి మాత్రమే సరిపడ భోజనాన్ని వండారని, విద్యార్దులకు అరకోర ఆహారాన్ని అందిస్తున్నారని ధ్వజమెత్తారు. గట్టిపప్పును ఏజన్సీ నిర్వమకులు పక్కకు తీసివేసి బిందెల నీళ్ళు కలిపి నీళ్ల చారును విద్యార్థులకు వడ్డిస్తున్నారని ఆరోపించారు. నాసిరకం భోజనం తిని విద్యార్దులు అస్వస్థతకు గురవుతున్నారని, విద్యార్దులకు ఇవ్వాల్సిన కోడిగుడ్లను పక్కదారి పట్టిస్తున్నారని విమర్శించారు. గతంలో కూడ అధికారులు చర్యలు తీసుకున్నప్పటికి నిర్వహకులు మాత్రం మారడం లేదన్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి ఏజన్సీని రద్దు చేసి కొత్తవారికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా అందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు అశోక్‌కుమార్, తెలుగు విజయ్‌కుమార్, సహయ కార్యదర్శి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## నీటి సమస్యను పరిష్కారించాలి

**ఆత్మకూరు,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త:** పట్టణంలోని దుద్యాల రహదారిలో ఉన్న ఆర్డీటి కాలనీలో నెలకొన్న మంచి నీటి సమస్యను వెంటనే పరిష్కారించాలని సి.పి.పార్టీ నాయకులు డిమాండ్ చేశారు గత 10 రోజులుగా త్రాగు నీరు అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అయిన అధికారులు స్పందించక పోవడం దారుణమని సి.పి.ఐ.పార్టీ పట్టణ కార్యదర్శి ఏ.రణధీర్,డి.రాంనాయక్ విమర్శించారు. గురువారం కాలనీ పర్యటిస్తూ నిరూపయోగంగా ఉన్న ట్యాంకుల వద్ద ప్రజలతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు పట్టణంలో కేబుల్ కనెక్షన్లవారు పైపులు పగల కొట్టారనే సాకుతో 10 రోజులుగా ప్రజలను ఇబ్బందులు పెట్టడంతో వారు పరిస్థితి ఏమి కావాలన్నారు. గతంలో మాజీ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి హాయాంలో ఏర్పటిన కాలనీలో 400 ఇళ్ళలో రెక్కలు ముక్కలు చేసుకొని జీవిస్తున్నారని, ఇంటి పన్ను కడతాం కొళాయి కనెక్షన్ ఇవ్వమని అడిగినా నేటికి ఇవ్వలేదని దీంతో దూర ప్రాంతం నుండి నీరు తెచ్చుకుంటున్నారని ఇప్పటికైన పాలకులు, అధికారులు స్పందించి వెంటనే మంచినీరు సరఫరా అయ్యేలా చూడాలని లేని పక్షంలో అంధోళనలు తీవ్ర తరం చేస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు గణపతి, నాగేంద్రబాబు, కాలనీవాసులు పాల్గొన్నారు.



## నజీర్ అహ్మద్,అధికారులపై బాలల హక్కుల కమీషన్‌కు ఫిర్యాదు

**ఎమ్మిగనూరు,ఫిబ్రవరి 09 ప్రభాతవార్త:** నజీర్ అహ్మద్,అధికారులపై బాలల హక్కుల కమీషన్‌కు ఫిర్యాదు చేసినట్లు మాజీ కౌన్సిలర్ కోనేరు నాగేంద్ర ప్రసాద్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎమ్మిగనూరు మునిసిపల్ వైస్ చైర్మన్ నజీర్ అహ్మద్‌కు మూడో సంతానం ఉన్న కారణంగా అతని కౌన్సిలర్ ఎన్నిక రద్దు చేయాలని గత సంవత్సర కాలంగా అధికారులకు తెలుపుతూనే ఉన్నాను. అతనికి ఇద్దరు పిల్లలేనని ఎన్నికల నామినేషన్‌లో తెలిపాడని మునిసిపల్ కమీషనర్ సమాధానం ఇచ్చి విచారణ లేకుండా నజీర్ అహ్మద్‌ను అనర్హత నుండి కాపాడుతున్నాడని తెలిపారు. మూడో సంతానాన్ని రికార్డులలో మాయం చేసారని, ఇది నేరం అని ఎమ్మిగనూరు పట్టణ పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు పంపడం జరిగిందన్నారు. దీనిపై కేసు నమెదు చేసి విచారణ చేయాల్సిన పోలీసులు కేసు నమోదు చేయలేదన్నారు. ఫిర్యాదు చేసిన నేను భాదితుడిని గాని సంబంధిత అధికారిని గాని కాదు కాబట్టి కేసు నమోదు చేయనని తెలపడం జరిగిందన్నారు. పోలీసులకు నేరం గురించి తెలిసిన ఏ వ్యక్తయినా ఫిర్యాదు చెయవచ్చని చట్టంలో ప్రాథమిక నియమంగా వున్నా పోలీసులు ఫిర్యాదును కనీసం విచారణ లేకుండా తిరస్కరించినట్లు తెలిపారు. ఈ విషయంపై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదన్నారు. అధికార పార్టీకి చెందిన కౌన్సిలర్ కాబట్టి అధికారులు నజీర్ అహ్మద్ ను అనర్హత నుండి రక్షిస్తున్నట్టు అర్థమౌతుందన్నారు. అధికార పార్టీ వైస్ చైర్మన్ అనర్హతకు గురి అవుతాడన్న విషయంపై మాజీ ఎమ్మెల్యే నాగేశ్వర రెడ్డి అతని పార్టీ యంత్రాంగం ఇప్పటి వరకు నోరు విప్పలేదన్నారు. నజీర్ అహ్మద్ ఎమ్మెల్యేకు దగ్గరివాడని, మునిసిపల్ పాలన అంతా నజీర్ అహ్మద్ నడుపుతున్నాడని ప్రతిపక్షంకు తెలిసికూడా అతని అనర్హతపై నీలదీయలేక పోయిందన్నారు. నజీర్ అహ్మద్‌కి మూడో సంతానం వున్నది అందరికి తెలిసిందే..మూడో సంతానం ఫోటో, చదువుకొంటున్న స్కూల్ వివరాలు పోలీసులకు తెలిపినా కనీస విచారణ కూడ చేయలేన్నందున దీనిపై రాష్ట్ర బాలల హక్కుల కమీషన్‌కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. రికార్డులో పిల్లల్ని తారుమారు చేసి ఎన్నికల్లో పోటి చేసే అధికారులు సహకరిస్తూ ఉంటే ఇదే విధానాన్ని దేశం అంతా ఆచరిస్తారన్నారు. ముగ్గురు పిల్లలు గల వ్యక్తులు ఎన్నికల్లో పోటిచేయకూడదన్న చట్టానికి విలువ లేకుండా పోతుందన్నారు. అంతేకాకుండా రికార్డుల్లో మాయం కాబడిన బిడ్డ ప్రస్తుతం, భవిష్యత్తులో తన హక్కులను ఎన్నోవిదాలుగా కోల్పోవాల్సి వస్తుందన్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి నజీర్ అహ్మద్ మూడో సంతానం హక్కులను రక్షించాలి, లేని పక్షంలో ఇందుకు అధికారులు భాద్యత వహించాల్సి ఉంటుందన్నారు. నామినేషన్ సమయంలో నజీర్ అహ్మద్ కు ఇద్దరు సంతానమేనని అప్పటికప్పుడు తహశీల్దార్ రేషన్ కార్డు ఇచ్చిన విషయంపై తక్షణమే జిల్లా కలెక్టర్ విచారణ జరిపించాలన్నారు. జిల్లా ఎస్పీ కేసు నమోదు చేయించి మూడో సంతానం హక్కులను కాపాడలన్నారు.

## 'లోకేష్ పాదయాత్ర విజయవంతం కోసం ..'

**కనకాద్రిపల్లె(కొలిమిగుండ్ల), ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర విజయవంతం కావాలని కోరుతూ మండలంలోని కనకాద్రిపల్లె గ్రామంలో టిడిపి శ్రేణులు ప్రత్యేక పూజలు, ర్యాలీ నిర్వహించారు. గ్రామానికి చెందిన మహిళా నాయకురాలు రమణమ్మ ఆధ్వర్యంలో లోకేష్ పాదయాత్ర విజయవంతంతో పాటు, వచ్చే ఎన్నికల్లో బనగానపల్లె ఎమ్మెల్యేగా బీసీ జనార్ధనరెడ్డి గెలుపొందాలని, తారకరత్న ఆరోగ్యం మెరుగు పడాలని కోరుతూ స్థానిక అంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా 101టెంకాలు కొట్టి కోరికలు నెరవేరాలని మొక్కుకున్నట్లు రమణమ్మ తెలిపారు. అనంతరం గ్రామంలో టిడిపి కార్యకర్తలతో కలిసి ర్యాలీ నిర్వహించారు.

## రైతులు ఈకేవైసీ చేయించుకోవాలి

**గడివేముల, ఫిబ్రవరి09, ప్రభాతవార్త ;** రైతులు వేసిన పంటలకు వేలిముద్రలు వేసి ఈకేవైసీ తప్పక చేయించుకోవాలని గురువారంనాడు మండల వ్యవసాయ అధికారి హేమసుందర్‌రెడ్డి అన్నారు. గడివేముల మండలంలో రబీ-2022 సంవత్సరానికి గానూ ఈ పంటల నమోదు ఇప్పటివరకు 3176 మంది రైతులు 11832 ఎకరాల్లో వివిధ పంటలైన జొన్న, వరి, మినుము, మొక్కజొన్న, పప్పు శనగ, సోయాబీన్, ఇతర పంటలన్నీ కలిపి పంటల నమోదు చేసుకోవడం జరిగిందని, మండల వ్యవసాయ అధికారి హేమసుందర్‌రెడ్డి తెలిపారు. ఈ పంట నమోదులో రైతుల యొక్క వేలిముద్ర తప్పనిసరిగా వేయాలన్నారు. ఇప్పటివరకు 1878 మంది రైతులు మాత్రమే వేలిముద్ర వివిధ పంటలకు వేసి ఉన్నారని, ఇంకా దాదాపు 1300 మంది రైతులు వేలిముద్రలు వేయాల్సి ఉందని, కావునా రైతులు ఆర్‌బీకే సిబ్బందిని సంప్రదించి వేలిముద్ర వేయడం గానీ లేదా ఆధార్‌కు లింకు అయినటువంటి ఫోన్ నంబర్‌కు వచ్చే ఓటీపీ ద్వారా గానీ మిగతా రైతులందరూ ఈకేవైసీ చేయించుకోవాలన్నారు. పంటల తనిఖీల్లో భాగంగా ఇప్పటివరకు వ్యవసాయ, ఉద్యానశాఖ మరియు రెవెన్యూ అధికారులు గడివేముల మండలంలో 607 మంది రైతులు వివిధ పంటలను తనిఖీలు చేసినట్లు తెలిపారు. వ్యవసాయశాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## జగనన్న పథకాలకు ప్రజాధరణ

- వైకాపా రాష్ట్ర కార్యకవర్గ సభ్యులు సంధ్య విక్రమ్ కుమార్

**కోడుమూరు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలకు ప్రజాధరణలు లభిస్తున్నాయని రాష్ట్ర వైకాపా కార్యవర్గ సభ్యులు సంధ్య విక్రమ్‌కుమార్ అన్నారు. గురువారం కోడుమూరు మండలం గోరంట్ల గ్రామంలోని శ్రీలక్ష్మీమాధవుల సన్నిధిలో ఆయన ప్రత్యేక పూజలు గావించారు. ఈ సందర్భంగా ఆయన నిర్వహిస్తున్న కాఫి విత్ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ప్రజలకు గంట సేపు మాట మంతి చేశారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై ప్రజా స్పందన గుర్తించారు. ఈ ఆదరణతోనే వచ్చే ఎన్నికల్లో కూడా మళ్లీ రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం అధికారం చేపట్టడం ఖాయమన్నారు. ఈయన వెంట గోరంట్ల గ్రామంలోని కైలాస్,శ్రీరాములు, ఏసన్న,జయన్న,లక్ష్మన్న,రక్షణ్,అశోక్,బీసన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో సామాజిక ఉద్యమనేతల గెలుపుకు కృషి

**కౌతాళం, ఫిబ్రవరి09, ప్రభాతవార్త ;** మార్చి నెలలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డిని, అలాగే పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు గెలుపునకు కృషి చేస్తున్నట్లు ప్రజాసంఘాల గౌరవాధ్యక్షులు భాస్కర్‌యాదవ్, ఏఐవైఎఫ్ , ఏఐఎస్ఎఫ్ తాలూకా కార్యదర్శులు ఎం.రాజు, వీరేష్‌లు పేర్కొన్నారు. కౌతాళం మండలంలోని పలు పాఠశాలల్లో కత్తి నరసింహారెడ్డి, పోతుల నాగరాజు తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి విద్యార్థి సంఘం నేత సమస్యలపై ఉద్యమిస్తూ, ప్రభుత్వ ఉపాధ్యాయునిగా 28 యేళ్లపాటు పని చేసి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నేతగా ఎదిగి అన్ని రకాల మేనేజ్‌మెంట్లకు చెందిన అధ్యాపకుల సమస్యల పరిష్కారంలో ఎనలేని పోరాటాలు చేశారన్నారు. అలాగే పట్టభద్రుల అభ్యర్థిగా పోటీ చేస్తున్న పోతుల నాగరాజు సామాజిక స్థాయి నుంచి విద్యార్థి నేతగా ఎదిగి విద్యార్థుల సమస్యల పరిష్కారానికి జైలు జీవితం గడిపిన ఉద్యమనాయకుడని చెప్పారు. 2007లో సామాజిక ఉద్యమాల కోసం తన ఉపాధ్యాయ వృత్తికి రాజీనామా చేసి సామాజిక పోరాటానికి తన జీవితాన్ని అంకితం చేసిన పోతుల నాగరాజును పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరేష్, ఏఐవైఎఫ్ నాయకులు జీవన్, ఏఐఎస్ఎఫ్ నాయకులు పురుషోత్తం, మల్లికార్జున, తిక్కన్న, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలు ఆరోగ్యశ్రీ చికిత్సలు ఉన్న ఆసుపత్రిలో వైద్యసేవలు అందుకోవాలి

-ప్రైవేట్ వైద్యం భారీ ఖర్చుతో కూడుకున్నది -రాష్ట్ర ఐఎంఎ అధ్యక్షులు



**నంద్యాల, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా కేంద్రమైన తరువాత అధునిక వైద్యచికిత్సలతో రోగులకు విస్తృతమైన సేవలు చేపడుతున్నామని ప్రాణపాయ స్థితిలో ఉన్న రోగులకు జబ్బు బాగ ముదిరిన దశలో రక రకాల చికిత్సలు చేసినప్పటికి ఒక్కొక్కసారి వైద్యుల ప్రయత్నాలు ఫలించక రోగులు మరణిస్తున్నారని వారు డాక్టర్లపై నిందలు వేయడం తగదని రాష్ట్ర ఐఎంఎ అధ్యక్షులు డా.రవికృష్ణ పేర్కొన్నారు. గురువారం నంద్యాల పట్టణంలోని ఓ ప్రైవేట్ నర్సింగ్‌హోంలో ఐఎంఎ సభ్యులైన వైదు ్యలందరు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. నంద్యాల జిల్లా ఐఎంఎ శాఖ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి డా.జప్రుల్లా, డా.చంద్రశేఖర్‌ల అధ్వర్యంలో ఈప్రత్యేక మీటింగ్ ఏర్పాటు చేశారు. చిన్నపిల్లల వైద్యునిపుణులు డా.జూపల్లె రాకేష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు సేవచేయడంలో వైద్యులు ఎప్పుడు ముందుంటారని తెలిపారు. వారు విలేఖరులతో మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి నాలుగు స్థంబాల్లో ప్రధానంగా పాత్రికేయ రంగం సమాజశ్రేయస్సు కోసం కృషిచేయడం ప్రశంసనీయం అన్నారు. వివిధ రకాల జబ్బులకు అత్యాధునిక చికిత్సల కోసం గతంలో నంద్యాల వదలి ఇతర ప్రాంతాలకు వెళ్లెవారని నేడు ఆ అవసరం లేకుండా నిష్ణాతులైన వైద్యులచే నంద్యాల్లో మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నామన్నారు. ఆసుపత్రుల వద్ద అవాంఛనీయ సంఘటనలు జరిగినప్పుడు రోగి బంధువలుతో పాటు వైదు ్యని యొక్క వివరణ తీసుకొని వార్తలు రాయాలని వారు కోరారు. ఐఎంఎ నాయకులతో ఒక కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. ఇక్కడ తమకు న్యాయం జరగలేదని భావించిన పక్షంలో వినియోగదారుల చట్టానికి అనుగుణంగా చట్టబద్దమైన పద్దతుల ద్వారా న్యాయం పొందవచ్చని వారు తెలిపారు. పేద ప్రజలు ఆరోగ్యశ్రీ చికిత్సలు ఉన్న ఆసుపత్రుల్లో వైద్యసేవలు అందుకోవాలని సూచించారు. ప్రైవేట్ మహిళా వైద్యులు గిరిజన ప్రాంతాల్లో వెళ్లి వైద్యసేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజారోగ్యం కాపాడడంలో వైద్యులు, పాత్రికేయులు పరస్పర అవగాహనతో భాగస్వాములు కావాలని వారు కోరారు. కార్యక్రమంలో ఐఎంఎ కోశాధికారి ఖలీల్, సీనియర్ వైద్యులు డా.సహదేవుడు, డా.మధుసూదన్‌రావు, డా.అనిల్ కుమార్, డా.హరినాథ్‌రెడ్డి, డా.భార్గవర్ధన్‌రెడ్డి, మహిళా వైద్యులు డా.వసుధా, డా.నాగమణి, డా.నర్మదతోపాటు నంద్యాల పట్టణంలోని పలువురు వైద్యులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అరాచక పాలన అంతమొందించాలి

**బండిఆత్మకూరు, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అరాచకపాలన అంతమొందించాలని టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు కంచర్ల సురేష్‌రెడ్డి, రాష్ట్ర సర్పంచుల సంఘం జాయింట్ సెక్రెటరీ యలగల రామచంద్రుడు, మండలాధ్యక్షులు నరసింహారెడ్డిలు సంతజూటూరు గ్రామంలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నవరత్నాల ముసుగులో రాష్ట్రంలో ప్రజావంచనకు వైసీపీ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్రానికి ఇదేం ఖర్మ పేరుతో మండలంలో చేపట్టిన కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున మద్దతు తెలుపుతున్నారన్నారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి వైసీపీ పాలనలో నిత్యావసర సరుకుల ధరలు అకాశానంటుతున్నాయని వారు ప్రజలకు వివరించారు. మునుపెన్నడు ఈపరిస్థితి రాలేదని మనమందరం జాగ్రత్త పడాలని ప్రజలకు సూచించారు. రాష్ట్రంలో పరిపాలనను ప్రజలు గమని స్తున్నారని సరైన సమయంలో గుణపాఠం చెబుతారని తెలిపారు. ఈకార్యక్రమంలో సంతజూటూరు టిడిపి నాయకులు పలసాని మహేశ్వర్‌రెడ్డి, యలగల శ్రీనివాసులు, జగదీశ్వర్‌గౌడ్, ముమ్మడి కృష్ణారెడ్డి, తెలుగు యువత అధ్యక్షులు బోధనం మల్లెశ్వర్‌రెడ్డి, ఉప సర్పంచు బాబు, యలగల రామకృష్ణుడు, పాల బాలీశ్వర్‌రెడ్డి, పక్కీర్‌రెడ్డి, మాజీ సర్పంచు విజేయు

**DOCUMENT MISSING**

I, N.Satyanarayana, aged: 68Years, S/o.N.Sriramulu,H.No.57/66-b,Ranga reddy gate, Kurnool dist. I lost my property documents here Sy No.213/1, 215/1, Budawarapeta. register deed document No. 7609 of 2009 this document lost by me whiles i went to xerox Copies at New RTC Bustand, Kurnool.

## ‘అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య’



**అంకిరెడ్డి వల్లె(కొలిమిగుండ్ల), ఫిబ్రవరి , ప్రభాతవార్త :** చేసిన అప్పులు ఎలా తీర్చాలో అర్థంకాక వ్యక్తి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న విషాదకర స ంఘటన కొలిమిగుండ్ల మండలంలోని అంకిరెడ్డిపల్లె గ్రామంలో బుధవారం ఉదయం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన చాకలి కమలాకర్(35) గ్రామంలో చికెన్ వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. వ్యాపారంలో నష్టాలు, కుటుంబ అవసరం నిమిత్తం చేసి అప్పులు పెరిగి పోవడంతో ఏలా తీర్చలో దిక్కుతోచక ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు గమనించేలోపే మృతి చెందడంతో వారు బోరున విలపించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## జూపాడుబంగ్లాలో చైన్ స్నాచింగ్

**జూపాడుబంగ్లా, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలో గురువారం పట్టపగలే చైన్ స్నాచింగ్ జరిగింది. గ్రామానికి చెందిన ఖాజాబీ అనే మహిళ తన కోడుకు మజీద్‌కు చెందిన పెయింట్ దుకాణంలో కూర్చొని వుండగా ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు బైక్‌పై వచ్చి 50 గ్రాముల బ్లాక్ పెయింట్ డబ్బాను కోనుగోలు చేసి ఆమెకు రూ.100లు నోటు ఇచ్చారు. దుకాణంలో చిల్లర లేని కారణంగా ఆమె పెయింట్ షాపు పక్కనే ఉన్న తన బంకులో చిల్లర వెతుకుతుండగా వారు ఆమె మెడలోని 2 తులాల బంగారు గోలుసును లాక్కెల్లారు. సిసి ఫుటేజ్ పరిశీలించిన ఎస్ఐ వెంకట సుబ్బయ్య కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## ట్రాక్టర్ దొరికింది....



చోరీకి గురై దొరికిన ట్రాక్టర్

**మిడుతూరు, ఫిబ్రవరి09, ప్రభాతవార్త ;** మిడుతూరుకు చెందిన వెంకటరమణ ట్రాక్టర్ గురువారం దొరికింది. బుధవారం తెల్లవారుజామున రమణాకు చెందిన ట్రాక్టర్ ట్రాలీ తన కల్లంలో ఉంచగా చోరీకి గురయ్యింది. వెంటనే ఎస్ఐ మారుతిశంకర్ ఈ విషయంపై వివిధ పోలీస్‌స్టేషన్‌లలో సమాచారం ఇచ్చి తనిఖీలు చేపట్టారు. కాగా గురువారం ఉదయం పాణ్యం సమీపంలోని రాంభూపాల్‌రెడ్డితండా దగ్గర ఉన్న ఎస్ఆర్‌బీసీ కాలువ సమీపంలో రంగయ్య రైస్ మిల్ సమీపంలో అరటితోటల వద్ద రహదారి పక్కనున్న పొలంలో ట్రాక్టర్ ఇంజన్ ఉన్నట్లు గుర్తించారు. దొంగ ట్రాక్టర్ ఇంజన్‌ను అక్కడే వదిలేసి ట్రాలీని తరలించుకునిపోయినట్లు తెలిసింది. వెంటనే సమాచారం అందుకున్న పాణ్యం పోలీసులు ట్రాక్టర్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించి మిడుతూరు పోలీస్‌స్టేషన్‌కు సమాచారం చేరవేశారు. అయితే ట్రాక్టర్ ట్రాలీ ఆచూకీ తెలియాల్సి ఉంది.

## జగనన్న గోరుముద్దలో రాగిజావ ఇవ్వనున్నాం

### -పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి



**వెలు ్దర్తి, ఫిబ్రవరి9, ప్రభాతవార్త :** జగనన్న గోరుముద్దలో మార్చి నెలలో రాగిజావ ఇవ్వనున్నట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి(జగనన్న)ప్రకటించడం విద్యార్థులకు సంతోషకర విషయమని పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి అన్నారు. వెల్దుర్తి పట్టణ సమీపంలోని లిమ్రాస్ ఫంక్షన్ హాల్‌లో జరుగుతున్న నార్లాపురం పెనికలపాటి క్రిష్ణమోహన్ కుమారుని వివాహ వేడుకలకు గురువారం ఆమె హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ విద్యార్థులతో పాటు అన్నివర్గాల ప్రజలకు మేలు జరిగే సంక్షేమపథకాలను అమలు చేస్తున్న ఘనత జగనన్నదే అన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధి చెందాలన్నదే సిఎం జగనన్న లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి దాదిపోగు సుంకన్న, వైకాపా నాయకులు మధుసూధన్‌రెడ్డి, సర్పంచ్ కోటిరెడ్డి, గోపాల్‌రెడ్డి, రవిశంకర్, నరేష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## దేవాదాయశాఖ మంత్రికి ఆహ్వానపత్రిక అందజేత



దేవాదాయశాఖ మంత్రికి ఆహ్వానపత్రికను అందజేస్తున్న ఆలయ ఈఓ

**మహానంది, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహానందిలో మహాశివరాత్రి బ్రహ్మోత ్సవాల ఆహ్వానపత్రికలను రాష్ట్రదేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణకు, దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ హరి జవహర్‌లాల్‌కు ఆహ్వానపత్రికను మహానంది ఆలయ ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి అందజేయడం జరిగింది. విజయవాడ ప్రధాన కార్యాలయంలోని ప్రముఖులకు బ్రహ్మోత్సవాల ఆహ్వానపత్రికలను అందజేసినట్లు ఈఓ తెలిపారు. దేవాదాయశాఖ మం త్రికి, కమిషనరు హరిజవహర్‌లాల్‌కు వేదపండితుల అశీర్వ వచనం, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్ర మంలో ఆలయ వేదపండితులు రవిశంకర్ అవధాని, జనార్థ శర్మ, మణికంఠశర్మ, ఆలయ ఎఇఓ మధు, సూపరింటెండెం ట్ ఓ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి గ్రూప్ రోజు,రోజుకు దిగజారుతుంది

- కాంగ్రెస్‌వాదులారా స్వగృహంకు రండి
- మన ఇళ్లు చక్క బడింది మన ఇంటిలో మనం నివాసముందాం
- రాష్ట్రాబివృద్ధి ప్రాంతీయ పార్టిలతో కాదు



**కోవెలకుంట్ల, పిబ్రవరి 9, ప్రభాతవార్త :** రాష్ట్రా ంలో వైసిపి పరిస్థితి రోజు రోజుకు దిగజారు తున్నదని అక్కడ ఉన్న వారంతా వైయస్ రాజన్న వాదులే వైసిపిలోకి వెల్లిన వారంతా తిరిగి మన స్వగృహమైన కాంగ్రెస్‌లోకి రావాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టి సోషియల్ మీడియా చైర్మన్ కరరెడ్డి తులశిరెడ్డి, నంద్యాల జిల్లా కాంగ్రెస్ పారి ్ట అద్యక్షులు లక్షి ్మనరసింహాయాదవ్‌లు పిలుపు నిచ్చారు. గురువారము బనగానపల్లె నియోజక వర్గం కాంగ్రెస్ పార్టి సమన్వయ కర్త బాలుయాదవ్ నేతృతంలో తులశిరెడ్డి లక్ష్మినరసింహాయాదవ్‌లు విలేకర్లతో మాట్లాడారు. ఈసందర్బముగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ గ్రాప్ పూర్తిగా పడిపోయిందని చెప్పారు. తన సొంత బాబాయ్ హత్య కేసులు అయన గ్రాప్ పూర్తిగా పడి పోయిందని చెప్పారు. అయన త్వరలో జైలుకు వెల్ల వచ్చని అరోపించారు. అలాగే ఇటీవల ప్రశాంత్ కిశోరు టీం ఐపాడ్ చేసిన సర్వేలో 25మంది మంత్రుల్లో 23మంది ఓటమి అంచులో ఉన్నారని చెప్పారు. అలాగే మాజీలో కూడా 13మందికి ఓటమి తప్పదని సర్వే రిపోర్టులో తేలిందని చెప్పారు. అలాగే అయన వచ్చిన నప్పటి నుండి సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని అప్పుల, మైనింగ్,, శాండింగు, మద్యం యర్రచందనము, గంజాయి అంద్ర ప్రదేశగా మార్చారని చెప్పారు. దీనితో ప్రజల్లో జగన్ గ్రాప్ నానాటికి దిగజారి పోతుందని చెప్పారు. ముఖ్యంగా అప్పులతో ప్రభుతా ్వన్ని ఎంత కాలం నడుపలేదని విమర్శించారు. అపార్టిలో ఉన ్న వారంతా ఒక నాటి కాంగ్రెస్ నాయకులే అన్నారు. మన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంది జోడో యాత్రకు మంచి పలితాలు వచ్చాయని చెప్పారు. 2019లో కాంగ్రెస్ పార్టికి వచ్చిన యంపి స్థానాలు కేవలము 52మాత్రమే అన్నారు. అయితే జోడో యాత్ర తర్వాత ఇంటియాటుడే చేసిన సర్వేలో కాంగ్రెస్‌కు సొంతగా 191సీట్లు వస్తాయని సర్వే రిపోర్టు ఇచ్చిందన్నారు. ప్రస్తుత పరిమాణాలు చూస్తుంటే అటు కేంద్రములోను ఇటు ఎపిలోను కాంగ్రెస్ పార్టికి పూర్వవైభవము వస్తుందని వచ్చేసార్వత్రిక ఎన్నికలో దేశంలో కాంగ్రెస్ అదికారములోకి వస్తుందని జోష్యం చెప్పారు. గత ఎన్నికలో వచ్చిన సీట్ల కంటే ఈసారి ఏకంగా 131సీట్లు అదనముగా వస్తాయని చెప్పారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టి బారీగా పుంజుకుందని చెప్పారు. ఇప్పుడు చేసిన సర్వేలో 191 వస్తాయంటే ఎన్నికలకు ఇంకా ఏడాది పాటు సమయంలో ఉందని అ సమాయానికి కాంగ్రెస్ పార్టికి 300సీట్లు వస్తాయని చెప్పారు. బిజేపి పాలనలో ప్రజలు విసిగిపోయారని అన్ని ధరలు సామాన్యునికి అందుబాటులో లేవని నిరుద్యోగ శాతము గతంలో ఎన్నడూ లేని విదముగా పెరిగిందని అన్నారు. అదాని కుంభకోణంలో మోడీ ప్రతిష్ట అశ్రుదానికి పడిపోయిందని చెప్పారు. తాము అదికారములోకి వస్తే అరుసూత్రాల కార్యక్రమము అమలు చేస్తామని చెప్పారు. ప్రత్యేక హోదాను ఇస్తామని రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాలకు ఖుందెల్కండ్ తరహా అబివృద్ధి ప్యాకేజి అమలుచేస్తామని అలాగే పోలవరము పూర్తి చేస్తామని కడప జిల్లాఓ స్టీల్ ప్లాంటు, దుగరాజన్పట్నంలో ఓడరేవు సాదించే శక్తి ఇక్కడ ఉన్న ప్రాంతీయ పార్టిలకు లేదని అ సత్తా ఒక్క జాతీయ కాంగ్రెస్‌కు మాత్రమే ఉందని చెప్పారు. అందుకే ప్రజలు జాతీయ కాంగ్రెస్ వైపు చూస్తున్నారని చెప్పారు. అందుకే వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో కూడ కాంగ్రెస్ పార్టికి పూర్వ వైభవము వస్తుందని నమ్మకము ప్రజలు వ్యక్తం చేశారని చెప్పారు. అందుకే మన ఇంటి నుండి అక్కడకు వెల్లి కాంగ్రెస్ నాయకులారా రండి మన ఇల్లు చక్కబడుతుంది, మన ఇంటిలో మనము నివాసము ఉందాము చెయ్యి చెయ్యి కలుపుదాం మల్లి పూర్వ వైభవము తెచ్చుకుందామని పిలుపు నిచ్చారు. ఈకార్యక్రమంలో మైనార్టి సెల జిల్లా అద్యక్షులు పఠాన్‌ఖాన్, రెహమాన్షఏక్ అబ్దుల్లా, పాపన్నయాదవ్ వీరభద్రుడు ఉత్తన్న అమరనాథ్, వెంకటేశ్వర్లు తదిరులు పాల్గొన్నారు.

## మౌలాలి ఉరుసు ఉత్సవాలు

### - వెండి పంజా అశ్వాన్ని మొక్కుబడి చెల్లించుకున్న బనగానపల్లె ఎమ్మెల్యే సతీమణి కాటసాని జయమ్మ



ఫాతేహాలు సమర్పిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కుటుంబ సభ్యులు

**బనగానపల్లె, ఫిబ్రవరి9, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని రవ్వకొండ పై నవాబుల కాలంలో వెలసిన మౌలాలి దర్గా ఉరుసు ఉత్సవాలు గురువారం అత్యంత వైభవంగా జరిగాయి. హాజరత్ మౌలాలి జన్మదినాన్ని పురస్కరించుకుని స్థానిక ఆస్థానం నుంచి నవాబు వంశీకులు జెండా తీసుకుని మౌలపహాడ్ రావడంతో ఉరుసు ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా బుధవారం గంధం, గురువారం ఉరుసు ఉత్సవాలకు పెద్దఎత్తున హిందూ ముస్లిం సదరులు హాజరై మౌలాలి స్వామికి ఫాతేహాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆయన సతీమణి కాటసాని జయమ్మ కుమారుడు కాటసాని ఓబుళరెడ్డిలు మౌలాలి స్వామికి మొక్కుబడిలో భాగంగా స్వామివారి స్మృతి చిహ్నామైన వెండి పంజా అశ్వం తమ ఇంటి వద్ద నుండి భారీ ఊరేగింపుగా మౌల పహాడ్ వద్దకు తీసుకువచ్చి దర్గాలో అందజేశారు. మౌలాలి స్వామి తనకు కలలోకి వచ్చి మీకు అంతా మేలు జరుగుతుందని చెప్పడంతో ఆ కోరిక నెరవేరడంతో స్వామికి వెండిపంజా గుర్రాన్ని చేయిస్తానని మొక్కుకున్నానని స్వామివారి ఉరుసు రోజున స్వామికి అందజేసి మొక్కుబడి తీర్చుకున్నానన్నారు. బనగానపల్లె సంస్థానాన్ని పాలించి షియా నవాబుల ఏలుబడిలో వెలసిన ఈ దర్గా ఇప్పటికి వారి వంశీయుల ఆధీనంలోనే ఉంటూ ప్రతి ఏటా రజబ్ నెలలో 15వ రోజున జయంతి, 18, 19వ రోజుల్లో ఉరుసు ఉత్సవాలు నిర్వహిస్తారు. హాజరత్ మౌలాలి దర్గాలోని హాజరత్ అలీ(పంజాబాబా)ని దర్శించుకోవడానికి అనునిత్యం వివిధ ప్రాంతాల నుండి భక్తులు వస్తుంటారు. భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలిచే ఈ దర్గాలోని పంజా బాబాను దర్శించుకుంటే తాము కోరిన కోర్కెలు నెరవేరుతాయని ఇక్కడికి వచ్చే భక్తుల అపార నమ్మకం. ప్రతిఏటా హాజరత్ అలీ జన్మదినం సందర్భంగా నిర్వహించే ఉరుసు ఉత్సవాలలో భక్తులు పెద్దఎత్తున వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఉరుసు ఉత్సవాలను పురస్కరించుకుని మౌలాలి దర్గాకు ప్రత్యేకంగా రంగులువేసి ప్రతి కమాన్ స్వాగత చిహ్నాంకు రంగుల రంగుల విద్యుత్ దీపాలను అలంకరించి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ముఖ్యంగా రాత్రివేళల్లో మౌలాలి కమాన్, మౌలాలి గుట్ట రంగుల రంగుల విద్యుత్ దీపాలతో దేదీప్యమానంగా కనిపించి భక్తులను, పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంటుంది. ఈ కార్యక్రమంలో నూకల వెంకటసుబ్బయ్య, నూకల విజయుడు, నల్లగట్ల వెంకటేశ్వర్లు, కైప ప్రతాప్‌రెడ్డి, సజ్జాద్ హుస్సేన్, బాషా, ఎవరెస్ట్‌బాబు, లియాఖత్, డాక్టర్ మహమ్మద్ హుస్సేన్, అబేద్, బాబు, చాంద్, సన్నల జనార్ధన్‌రెడ్డి, కైప మొదుళ్ల ప్రతాప్‌రెడ్డి, చెర్లోకొత్తూరు చెన్నపురెడ్డి, కుమ్మరి సురేష్, ఎర్రగుడి రామసుబ్బారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, చెన్నపురెడ్డి, శివ, ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### నాడు 4,923 మందికి అందుతున్న విదేశీ విద్య పథకం

## నేడు 213 మందికేనా..?




**ఆదోని, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** గత తెదేపా ప్రభుత్వ హయాంలో 4,923మందికి అందుతున్న విదేశీ విద్యా పథకం నేడు కేవలం 213మందికేనా..?అని తెలుగునాడు విద్యార్థి సమాఖ్య(టిఎన్ఎస్ఎఫ్) నియోజకవర్గ అధ్యక్షులు బెస్త జయసూర్య, జిల్లా అధికార ప్రతినిధి బోయ తేజలు ప్రశ్నించారు. గురువారం టిఎన్ఎస్ఎఫ్ ఆద్వర్యంలో అంబేద్కర్ విదేశీ విద్యాపథకం అని ఉన్న పేరును తొలగించి జగనన్న విదేశీ విద్యాపథకం అని పేరు మార్చడాన్ని నిరసిస్తూ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించి అక్కడి నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్‌కు అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంపన్న వర్గాలతో సమానంగా బడుగు, బలహీన వర్గాలలో ప్రతిభావంతులు ఉన్నారని వారందరికి కూడా విదేశాల్లో చదువుకునే హక్కు కల్పించడమే లక్ష్యంగా తెలుగుదేశం ప్రభుత్వం విదేశీ విద్య అమలు చేసిందన్నారు. అయిదేళ్లలో బిసి, ఎస్‌సి, ఎస్‌టి వర్గాల్లోని 4923మంది విదేశాలలో చదువుకునేందుకు రూ.10లక్షలు చొప్పున రూ.364కోట్లు ఆర్థిక సహాయం అందించారన్నారు. టిడిపి హయాంలో 15దేశాల్లో పిజి, పిహెచ్‌డి, ఎంబిబిఎస్ కోర్సులకు సహాయం అందించారన్నారు. అప్పటి ప్రతిపక్ష నేత జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ఎన్నికల ప్రచారంలో రూ.20లక్షలతో విదేశీ విద్యను అందిస్తామని హామీ ఇచ్చారని, మేనిఫెస్టోలో కూడా పేర్కొన్నారని గుర్తు చేశారు. మరి అధికారంలోకి వచ్చిన వెంటనే పథకాన్ని నిలిపివేశారన్నారు. పైగా గత ప్రభుత్వ సాయంతో విదేశాల్లో చదువుకునేందుకు వెళ్లిన వారికి చివరి విడత సొమ్ము విడుదల చేయలేదని వారి కుటుంబాలను వేధించారని అన్నారు. గత ప్రభుత్వంలో అమలు చేసిన పథకానికి కొత్త మార్గదర్శకాలు రూపొందించి మూడున్నరేళ్ల తరువాత ప్రపంచంలో టాప్ మొదటి 100యూనివర్సిటీల్లో స్థానం సంపాదించుకున్న విద్యార్థులకు పూర్తిస్థాయి పథకాన్ని అమలు చేస్తామంటూ, 101నుండి200 యూనివర్సిటీల్లో స్థానం సంపాదించుకున్న విద్యార్థులకు 50శాతం చెల్లిస్తామని ఆంక్షలు విధించి కేవలం 213మందికి విదేశీ విద్య మంజూరు చేస్తున్నట్లు భారీ ప్రకటనలిచ్చారన్నారు. నాడు వందల కోట్లు ఖర్చు చేసినా ఎలాంటి ప్రచారం చేయలేదని నేడు 213మందికి కేవలం 19కోట్లు ఖర్చు చేస్తే దానికి రూ.20కోట్లతో ప్రకటనలిచ్చారని మండిపడ్డారు. గతంలో మాదిరిగా విదేశీ విద్య పథకాన్ని ఏ ఆంక్షలు విధించకుండ అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. తెలుగు రైతు జిల్లా అధ్యక్షులు అయ్యన్న, టిఎన్‌టియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లి, తెలుగు మహిళా నాయకురాలు శాంతి, అంజు సి గాంధీ, నూర్, జహాన్, ఆదిలక్ష్మి, తెదేపా నాయకులు గణేకల్ విరుపాక్షి, జగదీష్, వీరేష్, షణ్ముఖ, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు రమేష్, నాగరాజు, గౌతం, గణేష్, ప్రవీణ్ తదితరులున్నారు.

## విద్యాలయాల్లో ఉన్నత విద్యకు పెద్దపీట : జెడ్పీటీసీ యుగంధర్‌రెడ్డి




**మిడుతూరు, ఫిబ్రవరి09, ప్రభాతవార్త ;** ప్రభుత్వ విద్యాలయాల్లో ఉన్నత విద్యకు పెద్దపీట వేయడం జరిగిందని అందుకుక నిదర్శనం ప్రభుత్వ విద్యాలయాల్లో విద్యనభ్యసించి ఉన్నతస్థాయికి ఎదిగిని వారందరూ ఎందరో ఉన్నారనేది అందరికీ తెలిసిన నిజమని జెడ్పీటీసీ యుగంధర్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రమైన మిడుతూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ఫేర్‌వెల్ పార్టీ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన జెడ్పీటీసీ మాట్లాడుతూ చదువుఉ పేదరికం అడ్డుకారాదనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యకోసం వివిధ పథకాలు ప్రవేశపెట్టి అమలు పరుస్తున్నాడన్నారు. ఇందులో భాగంగా ముఖ్యంగా నాడు-నేడు కార్యక్రమం ద్వారా విద్యాలయాల్లో వసతుల కల్పన ఏర్పాటు చేస్తున్నాడన్నారు. చదువు క్రమశిక్షన సంకల్పబలం అవసరమని, హద్దులు దాటకుండా క్రమశిక్షనతో మెలిగి మంచి నడవడికను అలవర్చుకోవాలన్నారు. ఇప్పుడు ఉన్నత స్థానాల్లో ఉన్న వారందరూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించిన వారిని ఇప్పుడు కష్టపడితే జీవితకాలం సుఖంగా ఉండవచ్చని, సమాజంలో గౌరవం, ప్రతిష్ట పెరుగుతుందన్నారు. ప్రయివేట్ పాఠశాలల్లో చిన్న చదువు చదివినా వారు విద్యాబోధన చేస్తున్నారని, ప్రభుత్వ విద్యాలయాల్లో ఉన్నత విద్యను అభ్యసించి ఉత్తీర్ణత సాధించిఅన్ని అర్హతలతో జ్ఞానంతో మెరుగైన విద్యను బోధిస్తున్నారన్నారు. కనుక గ్రామీణస్థాయిలోని హైస్కూల్‌కు చెందిన ప్రధానోపధ్యాయులు, ఉపాధ్యాయులు పిల్లలకు తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల ప్రధాన్యతపై అవగాహన కల్పించాల్సి న అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా లెక్చరర్లు విద్యార్థులు తమ కాలేజీకి అదనపు గదులు అత్యవసరమని, వెంటనే సమస్య పరిష్కారానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని వారు జెడ్పీటీసీని కోరగా, సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికై కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అలాగే స్థానిక జూనియర్ కాలేజీ కెమిస్ట్రీ లెక్చరర్ ఆనంద్‌కుమార్, జూనియర్ కాలేజీకి చెందిన అభివృద్ధి పనుల కోసం రూ.లక్ష నగదును విరాళంగా అందజేశారు. దీంతో ఆయనను సన్మానించి అందరూ కృతజ్ఞతలు తెలిపారు. అనం తరం జెడ్పీటీసీ యుగంధర్‌రెడ్డి, సర్పంచ్ జయలక్ష్మమ్మకు, ఉప సర్పంచ్ తువ్వా లోకేశ్వర్‌రెడ్డికి, ప్రిన్సిపాల్ శంకర్‌నాయక్‌కు వాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల చైర్మన్ బన్నూరు నాగిరెడ్డి, ప్రధానోపాధ్యాయు రాలు శివజ్యోతి, లెక్చరర్లు తిరుమలేశ్వరరెడ్డి, రమాదేవి, ప్రభాకర్, సీతారామరాజు, శ్రీకాంత్, వెంకటేశ్వరరెడ్డి, సుభద్రమ్మ, లక్ష్మిదేవి, భవానీ ఈశ్వరి, విశాలాక్షి, విద్యార్థులు పాల్గొన్నారు.

## జగన్ పాలనలో ప్రజలందరికీ కష్టాలు



**గోనెగండ్ల ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** యువగళం పాదయాత్ర పేరు చెబితే వైసీపీ నాయకుల్లో భయం మొదలైందని, వారికి చమటలు పడుతున్నాయిని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని నెరుడుప్పల గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో టీడీపీ జెండాను ఎగర వేశారు. గ్రామాల్లో ఆయన పర్యటించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నాలుగేళ్లలో పడిన సమస్యలను ప్రజలు బీవీకి వివరించారు. బీవీ మాట్లాడుతూ నారా లోకేష్ ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు యువగళం పేరుతో పాదాయాత్ర మొదలు పెడితే వైసీపీ వారికి ఎందుకు భయమో అర్థం కావడం లేదన్నారు. రైతు, ప్రజా, యువత, నిరుద్యోగుల వ్యతిరేఖ ప్రభుత్వంగా మారిన వైసీపీ కి ఇక చమరగీతం పాడాల్సి న సమయం దగ్గర పడిందన్నారు. ప్రజా సమస్యలను ప్రశ్నింస్తే వారిపై కేసులు పెడుతున్నారని ఆవేధనం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చేసేందుకుగా రూ.157కోట్లతో వాటర్ గ్రిడ్‌ను ఏర్పాటు చేసేందుకు టీడీపీ ప్రభుత్వంలో నిధులు కూడా మంజూరు చేశారు. అయితే ఎన్నికల కోడ్ వల్ల నిధులు విడుదల కాలేదు. ఆ నిధులను ఇప్పుడు విడుదల చేసి వెంటనే వాటర్ గ్రిడ్ పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కరపత్రాలను గ్రామస్థులకు పంపిణీ చేశారు. అనంతరం నెరుడుప్పల గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ రామాంజినేయులును మాజీ ఎమ్మెల్యే బీవీ పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వారికి ఆర్థిక సహాయం చేశారు. మండల కన్వీనర్ నజీర్‌సాహెబ్, ప్రధాన కార్యదర్శి తిరుపతయ్యానాయుడు, నెరుడుప్పల రాజశేఖర్, సందీప్‌నాయుడు, లక్ష్మికాంత్ పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమం మహోత్తరమైనది



గర్భిణీలకు అన్నం వడ్డిస్తున్న సి.ఐ.

**నందికొట్కూరు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** అన్ని దానాల కన్న అన్నదాన కార్యక్రమం చాల మహోత్తరమైనదని పట్టణ సి.ఐ.విజయబాస్కర్ అన్నారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో జవ్వాజీ సుంకన్నగౌడ్ సేవా సమితి ఆధ్వర్యంలో గర్భవతులకు, బాలింతలకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని సి.ఐ. ప్రారంభించారు. ఈ సంధర్భంగా సి.ఐ.మాట్లాడుతు పట్టణానికి వైద్యశాల దూరంగా ఉండడంతో ప్రతి నెల వివిధ పరీక్షల నిమిత్తం వచ్చే గర్భవతులు, బాలింతలు ఆహారం కొరకు ఇబ్బందులు పడకుండ ఇలాంటి అవకాశం కలిపించడం హార్షణీయమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరిన్‌డెంట్ డా.ఎ.రాయుడు, గైనకాలజిస్టు డా.ఎస్.సుంకన్న, శ్రీనవనంది హైస్కూల్ కరస్పాండెంట్ బి.శ్రీధర్, సేవా సమితి అధ్యక్షులు శ్రీకాంత్‌గౌడ్, సభ్యులు దేశెట్టి శ్రీనువాసులు, వి.రంగస్వామి, ఆశావర్కర్లు, సిబ్బంది, దాదాపు 200 మంది గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## ప్రసాద్ నీ సంకల్పం అందరికి స్ఫూర్తి : మేయర్




**కర్నూలు మున్సిపల్, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త:** ప్రసాద్ నీ సంకల్పం, పోరాట పటిమ ప్రతిఒక్కరికి స్ఫూర్తి అంటూ నగర మేయర్ బి వై రామయ్య ఓ దివ్యాంగుడిని అభివర్ణించారు. ఆంధ్ర రాష్ట్రానికి ప్రతే ్యక హోదా, విశాఖపట్నానికి రైల్వే జోన్ ఇవ్వాలనే డిమాండ్‌తో ఇచ్ఛాపురానికి చెందిన నెయ్యల ప్రసాద్ అనే వికలాంగుడు 2018 డిసెంబరు నెలలో సైకిల్ యాత్ర ప్రారంభించారు. రాష్ట్రంలో మొత్తం 12 ఉమ్మడి జిల్లాల్లోని 192 మండలాల్లో ప్రజాప్రతినిధులను, నాయకులను కలుస్తూ వచ్చినట్లు ప్రసాద్ పేర్కొన్నారు. మధ్యలో కోవిడ్ వల్ల కొన్నాళ్లు వాయిదా పడినా తిరిగి మళ్లీ సైకిల్ యాత్ర మొదలుపెట్టారు. ఇప్పటికే దాదాపు 3600 కిలో మీటర్ల మేర పాదయాత్ర సాగించినట్లు తెలిపారు. గురువారం నగర మేయర్ బి వై రామయ్యను ఆయన క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఈసందర్భంగా ప్రసాద్‌కు మేయర్ సంఘీభావం తెలిపారు. రాష్ట్రానికి ప్రతే ్యక హోదా, విశాఖకు రైల్వేజోన్ కోసం వైయస్ఆర్‌సీపీ ఆది నుంచి పోరాటం చేస్తుందని, రాష్ట్ర విభజన హామీలన్ని నెరవేర్చాలని కేంద్రంపై సిఎం జగన్ ఒత్తిడి తెస్తున్నారని ఫలితంగా గత సంవత ్సరంలో హామిల అమలుకు కేంద్రం ఒక కమిటీ వేసిందని గుర్తుచేశారు. గురువారం కూడ పార్లమెంటులో సమావేశాల్లో వైసీపీ పార్లమెంటరీ విజయసాయిరెడ్డి గళం విప్పారని తెలిపారు. నాడు కాంగ్రెస్, నేడు బిజెపిల దోరణిని వైయస్ఆర్‌సీపీ ఎంపీలు పార్లమెంటు వేదికగా ఎండగడుతున్నారని చెప్పుకోచ్చారు.

## సీసీ మద్దిలేటి కుటుంబానికి రూ.3లక్షల ఆర్థిక సహాయం ప్రకటన



మద్దిలేటి భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న వైకేపీ యూనియన్ నాయకులు

**బేతంచెర్ల, ఫిబ్రవరి9, ప్రభాతవార్త:** పట్టణంలోని దుర్గాపేటకు చెందిన మిద్దె మద్దిలేటి అవుకు వెలుగు ఆఫీస్‌లో సీసీగా పనిచేస్తూ అనారోగ్యంతో బుధవారం మృతి చెందగా సమాచారం అందుకున్న ఉమ్మడి కర్నూలు జిల్లా పీఎం దేగలయ్య, వైకేపీ యూనియన్ ప్రెసిడెంట్ కృష్ణుడు, సెక్రటరీ రవికుమార్, ఏపీఎం అయ్యన్నలు గురువారం మద్దిలేటి మృతదేహాని ్న సందర్శించి కుటుంబానికి రూ.3.36లక్షల ఆరి ్థక సహాయాన్ని ప్రకటించారు. దాదాపుగా పది సంవత్సరాల నుండి యూనియన్‌లో సభ్యుడైన ఉద్యోగి మరణిస్తే వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి భరోసా ఇవ్వడం జరుగుతుందని వారన్నారు. ఇందులో భాగంగానే జిల్లాలోని 336మంది ఉదో ్యగుల ఫండ్ నుండి ఈ మొత్తాన్ని చెల్లించనున్నట్లు వారు తెలిపారు. అనంతరం మద్దిలేటి అంతిమయాత్రలో పాల్గొన్నారు. వారితోపాటు స్థానిక వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఉశేన్‌అలం స్వామి పీర్లజాతర

**నంద్యాల విద్య, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణంలోని నూనెపల్లెలో వెలసిన శ్రీవుశేనాలం పీర్లజాతర గురువారం ఘనంగా జరిగింది. మాజీ కౌన్సిలర్ మంచాల భాస్కర్‌రెడ్డి అధ్వర్యంలో జాతర కమిటీ వేడుకలు నిర్వహించారు. మాజీ ఎమె ్మల్యే భూమా బ్రహ్మానందరెడ్డి జాతర ఉత్సవాలకు హాజరయ్యారు. సాంప్రదాయ పద్దతుల్లో భూమా దర్గాలో ప్రతే ్యక ప్రార్థనలు నిర్వహించారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ పూర్వికులు అనుసరిస్తున్న సాంప్రదాయ పద్దతుల్లో ప్రతి ఏడాది వుశేనాలం ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారని రాబోయే ఎన్నికల్లో టిడిపి పార్టీ అధికారంలోకి వచ్చేందుకు ప్రతికార్యకర్త కష్టపడి పనిచేయాలని సూచించారు. జాతరలోని వ్యక్తులు ప్రతిఒక్కరిని పలకరిస్తు ముందుకు సాగారు. అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు భూమాకు స్వాగతం పలికారు. ఈసందర ్భంగా గ్రామీణ ప్రాంతాల్లో వున్న ఆటల పోటీలను నిర్వహించారు. కమిటీ ఏర్పానటు చేసిన ఎద్దుల పందెములను ప్రారంభించారు. సుదూరు ప్రాంతాల నుంచి కొన్ని జతల ఎద్దులు పోటీల్లో పాల్గొనే ందుకు వచ్చాయి. జాతర ఎద్దుల పందెముల పోటీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

**దిండి రాకేష్ అరెస్టు తగదు:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ఘనవిజయంగా కొనసాగుతుందన్నారు. పాదయాత్రలో భాగంగా రాష్ట్ర వాణిజ్య విభాగ అధ్యక్షులు దిండి రాకేష్‌ను అక్రమంగా అరెస్టు చేయడం తగదని నంద్యాల పార్లమెంటు వాణిజ్య విభాగ జనరల్‌సెక్రెటరీ మారం వినయ్ పట్టణంలో నిరసన వ్యక్తం చేశారు. పాదయాత్రకు వస్తున్న స్పందన చూసి వైసీపీ వారిలో వణుకు పుడుతుందని పేర్కొన్నారు.



ఎడ్ల పందెములను ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే భూమా